వెలువడుతూంది! త్వరపడండి!
వేగు చుక్క [సంకీర్ణ సచిత్ర వక్షపత్రిక]
ఎడిటర్ : రామరెడ్డి, బి.ఏ. నవంబరు 15 వ తారీకు వెలువడుతుంది. అందరికీ నచ్చే కర్షణీయమయిన కథలు అనేకం ఉంటాయి. సాలు చందా రు. 5-50. 6 మాసాలకు రు. 3-00. విడిప్రతి 0-25 న.పై. ఏజంట్లు అన్నీ చోట్లా కావాలి. 25% కమీషు మినహాయించుకొని కి వలసిన ప్రతులకు సొమ్ము పంపాలి.
వివరములకు : మేనేజరు, వేగు చుక్క ప్రెస్, కృష్ణమందిరం వీధి, నెల్లూరు, ఎ.పి.

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 198

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARA AGESWARA

శనివారం 21-10-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
స్త్రీల సౌందర్యాతిశయమునకు వలయు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

మాలెంకోవ్, బుల్గానిన్ లపార్టీవ్యతిరేక చర్యలపై త్వరలో విచారణ

పూర్వపునేరాలకు బాధ్యులు కాకతప్పదని పార్టీకాంగ్రెస్‌లో బ్రెజ్నోవ్ వెల్లడి

20ఏళ్లనాడుకగానోవిచ్ 350మందికార్మికుల్ని చంపించాడని వదాం ఫర్ట్సెవా ఆరోపణ

మాస్కో, అక్టోబరు 21 :

లోగడ సోవియెట్ ప్రధాన మంత్రిపదవి వహించిన శ్రీ మాలెంకోవ్‌ను, శ్రీ బుల్గానిన్‌ను, పార్టీ వ్యతిరేక వర్గంలోని తదితరులను విచారించాలని సోవియెట్ రాజ్యాధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో సూచించారు.

రష్యాలో కొందరి వధకు శ్రీ కగనోవిచ్ (మాజీ ఉపప్రధాని), శ్రీ మాలెంకోవ్ బాధ్యులని సాంస్కృతికశాఖా మంత్రి శ్రీమతి ఫర్ట్సేవా ఆరోపించారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ మొన్నటి విశేషాలను మాస్కో రేడియో నిన్న సంపూర్ణంగా ప్రసారం చేసింది.

మొన్నటి సమావేశంలో శ్రీ బ్రెజ్నెవ్ "పార్టీ వ్యతిరేకవర్గం" తమ చర్యల న్యాయా న్యాయాలను పార్టీ ముందు, ప్రజలముందు వివరించుకోవాలి వారి హయాంలో జరిగిన పనులకు నేరాలకు హత్యలకు వారే బాధ్యత వహించాలి"- అని గట్టిగా పలికారు.

"బాధ్యతలు వహించాలి" అన్న పదాలు రష్యాలో మున్ముందు జరుగనున్న విచారణను సూచిస్తున్నదని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

నిన్నఉదయం సమావేశంలో సోవియెట్ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీమతి ఫర్ట్సేవా ప్రసంగిస్తు దాదాపు రెండు దశాబ్దాలక్రితం ఒక్కపెట్టున 850 మంది సోవియెట్ రహదారి నిర్మాణ కార్మికులు వధించబడినారని, అందుకు బాధ్యుడు మాజీ ఉపప్రధాని శ్రీ కగనోవిచ్ అనీ అన్నారు.

స్టాలిన్ తొలగించిన సోవియెట్ పదాతిదళాధినేత మార్షల్ మిఖైల్ టుఖచెవిస్కీ వధకు శ్రీ మాలెంకోవ్ బాధ్యుడనికూడా ఆమె చెప్పినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. 1957 లో క్రుశ్చేవ్, పార్టీ వ్యతిరేక వర్గం తమ బలాబలాలు ప్రదర్శించుకొన్న సమయం విపత్కరమైనదిగా ఆమె వర్ణించింది.

నిన్నటి సమావేశంలో పార్టీ వ్యతిరేక వర్గంపై వక్తలు తీవ్ర విమర్శలు చేసినారట.

చౌ, క్రుశ్చేవ్‌ల కలసిరాక

నిన్నమధ్యాహ్నం సమావేశం తిరిగి ప్రారంభమైనప్పుడు చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై, సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ కలసి సభాస్థలికి వచ్చారు. వారిని చూడగానే సదస్యులు మిన్ను ముట్టేటట్లు హర్ష నినాదాలు చేశారు. వీరు భేదాభిప్రాయాలు నిన్న విడిగా సంభాషణలు జరిపివుంటారని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

తూర్పుజర్మనీ రాజ్యాధినేత శ్రీ ఉల్‌బ్రిక్ట్ నిన్నటి సమావేశంలో ప్రసంగించారు. జర్మనీ సమస్యగురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.

! ఎంత ఘోరమైన పనిచేశావ్- అదిగాక ఇపుడు నీ మూలాన ఓ వారంరోజులబాటు కాపలా కట్టుదిట్టంగా వుంటుంది. రోజూ తెచ్చుకునే రొట్టెముక్కా పాలూ కూడా నీమూలాన కడువైపోతాయి.

రాష్ట్రసంస్థాయిలో జాతీయ సమైక్యతాభివృద్ధికి కృషి

ఈ 26 న గవర్నర్ అధ్వర్యాన రాజభవన్‌లో వివిధ రాజకీయ నాయకుల సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 21 :

జాతీయ సమైక్యతాభావాన్ని దేశంలో సుస్థిరంగా నెలకొల్పే విషయం చర్చించడానికి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపక్షాల నాయకులను ఈ నెల 26 వ తేదీన సమావేశపరుస్తున్నారు.

ఈ సమావేశం రాజభవన్‌లో జరుగుతుంది. ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య, ఇతరమంత్రులు, ప్రతిపక్షాల నాయకులు మొదలగువారు పాల్గొంటారు. వారందరికీ ఆహ్వానాలు వెళ్లాయి.

ఈ సమావేశానంతరం గవర్నర్ న్యూఢిల్లీలో జరిగే గవర్నర్ల సభకు హాజరవుతారు.

వివిధ రాజకీయపక్షాల నాయకులలో తర్వులు జరిపేందుకుపూర్వం, గవర్నర్ సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులతోను పత్రికా విలేకరులతో సంపాదకులతో తదితర ప్రముఖులతో సమాలోచనలు చేస్తున్నారు. ఈ చర్చలు చాలా ఉపయోగకరముగా ఉన్నవని, గవర్నర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

"ప్రావ్దా"పతనం

మాస్కో, అక్టోబర్ 20 : సోవియెట్ మాజీప్రధాని శ్రీ మాలెంకోవ్, మాజీ ఉపప్రధాని శ్రీ కగనోవిచ్ సోవియెట్ ప్రభుత్వంలో, అధికారులను ఈ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను వేలసంఖ్యలో ఆరెస్టుచేసి, హింసించి, వధించినట్లు నిన్న సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో యుక్రేనియా, లెనిన్‌గ్రాడ్ మండలం, బెలో రష్యన్ కమ్యూనిస్టుపార్టీల ప్రధాన కార్యదర్శులు ఆరోపించారని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" నేడు ప్రకటించింది.

పార్టీనుంచి మాలెంకోవ్, కగనోవిచ్‌లను బహిష్కరించాలనికూడా ఆ ముగ్గురువక్తలు కోరినారట. (ఎ.ఎస్.పి.)

రాంచీ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో ఇప్పటికి 30 మంది మృతి

గాయపడినవారి మొత్తం 163

కలకత్తా, అక్టోబరు 20 : నేటి తెల్లవారుఝామున, కలకత్తా-రాంచీ ఎక్స్‌ప్రెస్‌కు; ఘాట్సీలా, ధాల్‌భూమిఘుల్ స్టేషన్లమధ్య జరిగిన ఘోరప్రమాదంలో మొత్తం మరణించినవారి సంఖ్య 30 అని తేలుస్తున్నది.

మొత్తం యింజను నెనుకనున్న భోగీలు పట్టాలుతప్పి తల్లక్రిందులై పోయాయని డ్రైవరు శ్రీ ఎ. వి. రావు కూడా మరణించినవారిలో వున్నాడని తెలుస్తోంది.

గాయపడ్డవారిలో 121మందిని టాటానగర్ ఆస్పత్రికి తీసుకుపోగా 71 మందిని వెళ్లుకున్నారని తితిమ్మవాళ్ళను వదలిపెట్టారని తెలుస్తోంది.

రైల్వేమంత్రి శ్రీ జగజ్జీవనరాం, రైల్వేబోర్డు ఛైర్మన్ శ్రీ కర్నల్ సింగులు ప్రమాదం జరిగినచోటును సందర్శించి, క్షతగాత్రులను కూడా పలకరించినారు.

రైల్వేవారు ప్రతీకలకు విడుదల చేసిన ప్రకటనమేరకు 27 మంది మృతి కలిగిన లు వారిజాబితా తీసుకుపోయినట్లు తెలుస్తోంది. రైలు నడుపు ఎ. వి. రావును మరొక ఏడుసంవత్సరాల బాలికను శ్రీ సుధామయితెలుకుమార్తెగా గుర్తించగలిగేరు.

21 వ తేదీ వుదయం 8 గంటల నుంచీ ప్రభుత్వ యిన్‌స్పెక్టర్ శ్రీ ఎ. కె. గుప్తా ప్రమాదానికగల కారణాలు దర్యాప్తు చేస్తారని ప్రకటన తెలుపుతోంది.

ఈ ప్రమాదం కారణంగా ఆ మార్గాన పోయే బొంబాయి హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్సులకు ఆటంకం కలిగింది. రైళ్ళను పురిలిగూ మీదగా మళ్ళిస్తున్నారని తెలుస్తోంది.

రాంచీకి ప్రమాదానికి గురిఐన రైలు ప్రయాణీకులను తీసుకుపోడానికి రైలు ఏర్పాటు చేయబడింది.

విచారణోద్యోగి

రైల్వేల ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. కె. గుప్తా రేపు ఉదయం 8 గంటలకు ఘట్సీలా స్టేషనువద్ద కారణాల విచారణ ప్రారంభిస్తారు.

రాష్ట్రపతి సానుభూతి

న్యూఢిల్లీ, అక్టోబరు 20: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజరుకు సందేశము పంపుతూ హౌరా-రాంచీ ఎక్స్‌ప్రెస్ ప్రమాదములో చనిపోయిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి తమ సానుభూతిని అందజేయవలసిందిగా కోరారు.

బీహార్ వరదబాధితుల సహాయార్థం ప్రధాని ఢిల్లీ పురప్రముఖులతో మొన్న 18-న ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. అప్పటికే 30 వేల రూపాయలు వసూలైనట్లు నెహ్రూ ప్రకటించారు. శ్రీమతి విజయలక్ష్మి ప్రభృతులు ఈ సభకు హాజరైనారు.

అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలపై నిషేధం: భారతతీర్మానం మార్పు

తక్షణం అంతర్జాతీయ ఒప్పందానికై తీవ్ర కృషి చేయాలని విజ్ఞప్తి: రాజకీయ సంఘం కర్తవ్యంపై మీనన్ హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 21 :

అణ్వాయుధ పాటవ పరీక్షల సంపూర్ణ నిషేధానికి పూర్వపు తీర్మానంలో కొన్ని మార్పులుచేసి భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రధాన రాజకీయసంఘ సమావేశంలో ప్రతిపాదించారు.

పరీక్షా విరమణకు హామీలను త్వరితగతిని సిద్ధపరచవలసిందిగా అణ్వస్త్రాలు పొందివున్న రాజ్యాలను భారతతీర్మానం అభ్యర్థించింది.

అణ్వస్త్రశక్తి పరిశీలనపట్ల భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ మీనన్ మరొకసారి విశదపరిచారు.

తమంత తాముగా, ఎట్టి తనిఖీలకు అస్కారంలేకుండా పరీక్షలను విరమించడం నిరుపయోగమని, ఒప్పందమే ఉత్తమమని పాశ్చాత్యరాజ్యాలు చేసున్న వాదనలను శ్రీ మీనన్ ప్రస్తావించి, ప్రయోగాలను నిలిపివేయవలసిన ఆవశ్యకత గురించి హెచ్చరించి. రాజకీయ సంఘం నిరాకరిస్తే శీఘ్ర ఒప్పందానికి అవరోధం పడినట్లే నన్నారు.

మూడు తీర్మానాలు

సోవియెట్ రష్యా మరొక అణ్వాయుధం ప్రేల్చినట్లు అనుమానించబడుతున్న సమయంలో రాజకీయసంఘంలో మూడుతీర్మానాలు పరిశీలనలోవున్నవి: వాటి వివరమిది:

(1) అణ్వాయుధ పరీక్షల నిలుపుదలకు తిరిగి కృతనిశ్చయులు కావాలనే భారత తీర్మానం.

(2) అన్నిరకాల పరీక్షల నిషేధానికి కట్టుదిట్టమైన తనిఖీ ఏర్పాటుచేసి అంతర్జాతీయ ఒప్పందం చేసుకోవాలనే అమెరికా, బ్రిటన్‌ల తీర్మానాలు

(3) 50 మెగాటన్నుల బాంబు ప్రయోగయత్నాన్ని విరమించవలసిందని సోవియెట్ రష్యాను అభ్యర్థించే డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఐస్‌లాండ్, కెనడా, జపాన్‌ల తీర్మానం.

1962 మార్చిలో తిరిగి చర్చలు కొనసాగాలని తాము మున్ముందు ప్రతిపాదించనున్నామని అమెరికా చెప్పడాన్ని శ్రీ కృష్ణమీనన్ విమర్శించారు. ఈఐదు నెలలలోనూ పరీక్షా విరమణకు ప్రయత్నం జరుపరాదనేనా దీనిఅర్థం? అని భారతి రక్షణమంత్రి ప్రశ్నించారు బహుశా ఈ ఐదునెలలూ 'పిల్లలఆటకాయతినాని కి' ఉద్దేశించబడినవి కాబోలు! అని ఎత్తిపొడిచారు కూడా,

అమెరికా, సోవియెట్ రష్యాలు తమ తమ వైఖరులను సుస్పష్టం చేసినవని, ఫలితాలు, పరిణామాలు ఏమైనా ప్రపంచదేశాల అభిప్రాయాలు కూడా సమితిపరంగా విని తీరవలెనన్నారు.

పరీక్షల పునఃప్రారంభానికి ప్రాచ్య రాజ్యాలు బాధ్యత వహించాలా, పాశ్చాత్యరాజ్యాలు నిందార్హమైనవా అన్నీ అంశాన్ని చర్చించడానికి శ్రీ మీనన్ నిరాకరించినట్లు ఏ. ఎఫ్. పి విలేఖరి వ్రాస్తున్నారు. ఇంకా ఇలా పేర్కొంటున్నారు.

జెనీవాలో ఒకచెంప సంప్రతింపులు జరుగుతుండగా వేరొకచెంప రష్యా, అమెరికాలు రెండు కొత్తపరీక్షలకు సన్నాహాలు జరిపినవనే అభిప్రాయాన్ని శ్రీ కృష్ణమీనన్ వెల్లడించారు.

పాశ్చాత్య రాజ్యవర్గంలోని భాగస్వామి, ఫ్రెంచి అధ్యక్షుడు అయిన ఛార్లెస్ డిగాల్ అణ్వస్త్రశక్తి పరీక్షలకు సంబంధించినంతవరకు వేరుపడి సహారాఎడారిలో ప్రయోగాలు జరిపారన్నారు.

కొన్నిమార్పులు చెయ్యబడిన భారత్ తీర్మానాన్ని రాజకీయ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

శ్రీ మీనన్ ప్రసంగిస్తున్న సమయంలో భారత్ తీర్మానపాఠం ప్రకటించబడింది.

తెలంగాణాలో జిల్లాకొక ప్రాథమికవాడ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20 : తెలంగాణాలో జిల్లాకొక్కటి చొప్పున ప్రాథమికవాడలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కుటీరపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ చేసిన ప్రతిపాదనను తెలంగాణా ప్రాంతీయసంఘం ఆమోదించిందని తెలుస్తోంది. పథకాలను అమలుచేయాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సుచేసింది.

ప్రాథమికవాడల నిర్మాణ పథకాలకు మొత్తం రూ 125 లక్షలు ఖర్చవుతుంది. ఈ సంవత్సరానికి రు 35 లక్షలు వెంట నేమంజూరుచేయాలని ప్రాంతీయ సంఘం సూచించింది. ఈ సొమ్ము నంతటినీ కుటీర పరిశ్రమ అభివృద్ధి సంస్థకు ఋణంగా ఇస్తారు.

పథకాన్ని అమలు చేయడంలో భారీ విద్యుత్పరికరాల కర్మాగారం మొదలయినవాటినికూడా అభివృద్ధి చేయడానికి వీలుకలుగుతుందని ఈ సందర్భంలో ప్రభుత్వప్రతినిధి మరొకరు తెలిపారు.

గోవాలో విదేశీ పాలన సాగనివ్వం

పోర్చుగల్ వలససమస్యల సదస్సులో నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 :- భారత్ గోవాను విదేశీస్థావరం కానివ్వజాలదని సైనికచర్య అవకాశాన్ని విడనాడజాలదని ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

పోర్చుగీసు వలస సమస్యలపై న్యూఢిల్లీలో సదస్సు ప్రారంభిస్తూ ప్రధానమంత్రి 'దేశభక్తి దృష్ట్యా భారత్ తన తీరాలపై విదేశీస్థావరాన్ని సహించదు' అని అన్నారు.

'ఇది చాల ప్రమాదకరమైన విషయం. పోర్చుగల్‌కు సైనిక కూటములద్వారా ఇతర రాజ్యాలతో సంబంధం ఉండటం వల్ల ఇది అత్యంత ప్రమాదకరం' అని శ్రీ నెహ్రూ అన్నారు.

వలస ప్రాంతాలలో స్థావరాలు కలిగిఉండటం చేత కొన్ని అగ్రరాజ్యాలు వలస సామ్రాజ్యాలను సమర్థిస్తున్నాయని వివరించిన తరువాత శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు. 'వలసప్రాంతాల స్వాతంత్ర్యాన్ని ఆ దేశాలవారు ప్రచ్ఛన్నయుద్ధ దృక్పథంతోనూ, స్వార్థ సంకుచిత దృక్పథంతోనూ పరిశీలిస్తున్నారు. వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇస్తే ఆ ప్రాంతాలలోని తమ స్థావరాలను మూసివేయవలసివస్తుందా అని వారు ఆలోచిస్తున్నారు.

'పోర్చుగల్ లాంటి వలస దేశాలకు నాటోలాంటి రక్షణ కూటములద్వారా అగ్రరాజ్యాలతో సంబంధం ఉన్నందున అగ్రరాజ్య ధోరణిలో వైవిధ్యం కనిపిస్తున్నది. వలస స్వాతంత్ర్యాన్ని వారు కొన్ని సమయాలలో బాగా ప్రోత్సహించటం, కొన్ని సమయాలలో జోక్యంకలిగించటం జరుగుతున్నది. ఈ అగ్రరాజ్యాలకు ప్రచ్ఛన్నయుద్ధంతో సంబంధం ఉండటంవల్ల వారు సైనిక దృక్పథంతోనే సమస్యను పరిశీలిస్తున్నారు. ప్రపంచంలోని ప్రచ్ఛన్నయుద్ధ పరిస్థితి నుండి పోర్చుగల్ విలైనంతి లాభం పొందింది. అయితే ఇటీవల కొన్ని అగ్రరాజ్యాలు పోర్చుగల్‌ను బలపరచటం పొరపాటని గుర్తిస్తున్నాయి. తమ సైనిక ప్రయోజనాలకన్నా ఆఫ్రికా ఆసియాప్రజల సుహృద్భావం ముఖ్యమని గ్రహిస్తున్నాయి. ఇది ఏ వాడో జరుగవలసింది.'

'ఒకవంక వలసవాదం అంతరిస్తున్నా యూరప్‌లో అన్నివిధాలా అన్ని దేశాలకన్నా వెనుకబడిన పోర్చుగల్ అతివిశాల సామ్రాజ్యాన్ని ఇంకా గుప్పిటలో ఉంచుకుంది. ప్రపంచంలో ప్రచ్ఛన్నయుద్ధంవంటి పెద్దసమస్యలు వలసవాదంతో ముడివడివుండగా పోర్చుగల్‌ను విడిగా చూడటానికి వీలులేదు.

భారతదేశంలోకూడ ఒకచిన్న పోర్చుగీసువలస ఉంది (గోవా) భారతదేశపటంలో అది ఒకమక్క మాత్రమే. అయినా ఆ విషయంలో దేశీయులు దృఢంగా వున్నారు. భారత్ ఎంత ప్రయత్నించినా ఈవిషయం చర్చించటానికి పోర్చుగల్ నిరాకరించింది. ఏ అయిదువందల సంవత్సరాలక్రితమో చర్చివారి ఆమోదముద్రగల పత్రంరీత్యా గోవా వారికి సంక్రమించిందట. ఇలాంటివాదానికి పూనుకునేవారితో వ్యవహరించటం కష్టం. పోర్చుగల్‌కన్న ఎంతో బలం ఉన్నా భారత్ సైనికచర్య తీసుకోకపోవటానికి కారణం గాంధీజీ నాయకత్వాన అహింసామార్గాన స్వాతంత్ర్యాన్ని సాధించటమే.

సాయుధ సంఘర్షణద్వారా సమస్య పరిష్కారం భారత్ కిష్టం లేదు. ఇంతలో పోర్చుగల్ నాటోకూటమిలో చేరింది. వార్సా ఒప్పందం జరిగింది. ప్రచ్ఛన్నయుద్ధం ప్రారంభమయింది. ఏ ఇతరదేశం తీసుకోదగిన చర్యనయినా భారతదేశం తీసుకుంటే అంతర్జాతీయ రంగంలో దానిఫలితాలు కనిపిస్తాయి. ఎక్కడో యుద్ధంసంభవించటానికి దోహదంచేసే చర్య తీసుకోరాదని నిర్ణయించింది. అయితే గోవావిముక్తికి సైనికచర్య తీసుకోబోమని భారత్ ఏనాడూ ప్రకటించలేదు. ఈసమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి భారత్ ప్రయత్నిస్తుంది. అయితే సైనికచర్యజరిపే అవకాశాన్ని భారత్ ఏనాడూ విసర్జించదు.

'శాంతి పరిరక్షణకు, వలస నిర్మూలనకు మేము మరొకపు చర్య తీసుకోవలసి వుంది. తీసుకుంటాం.'

అంగోలా, మొజాంబిక్‌ల స్వాతంత్ర్య పోరాటం ఎడల భారతీయుల కర్తవ్యక సానుభూతి వుంది. పోర్చుగీసు నిరంకుశత్వం ఎడల అసహ్యత వుంది. వారికి సహాయపడే రాజ్యాల ఎడ నిరసనవుంది.

వలసరాజ్యాల అస్తిత్వం అశాంతికే కాక యుద్ధం దాపురించటానికికూడ కారణం. అందువల్ల వలసవాదాన్ని సమూలంగా నిర్మూలించాలి.

వలసాధిపత్యంనుండి బయటపడటానికి పోరాడుతున్న ఆఫ్రికనులకు భారత్ చేయగలిగిన సహాయం అంతా చేస్తుంది' అని శ్రీ నెహ్రూ అన్నారు.

'కాంగోలో విదేశీకూలిసేనల ఉనికిని కొన్నిరాజ్యాలు బలపరచటమే కాంగో సమస్యా పరిష్కారానికి అవరోధం' అని ఆయన హెచ్చరించారు.

హామర్షెల్డ్ మృతివిషయంలో ఉన్నతస్థాయిలో నిష్పాక్షికంగా విచారణ జరగాలని అంటూ శ్రీ నెహ్రూ 'ఆకసంలో ప్రమాదాలుసంభవించవచ్చు అయితే ఈ ప్రమాదంలో అసాధారణత వుంది. దీనిని తొలగించాలి' అన్నారు.

బాగ్దాద్, అక్టోబరు 20: ఇరాక్‌లోని చమురు కంపెనీల అధికారులపై ఇరాక్ ప్రభుత్వం తయారుచేసిన చమురు బిల్లు కంపెనీలు ప్రస్తుతం ఉపయోగిస్తున్న చమురుబావుల నిర్వహణలో మార్పులవని, చమురు సమృద్ధిగావున్న ప్రాంతాలను కంపెనీలనుంచి స్వాధీనం చేసుకోవటం జరుగుతుందని నిన్నటికల్లా దెబ్బ ఎయింది.

ప్రధాని నెహ్రూ ఈసారి జంటనగరాలలో పోటీచేయాలి

14 మంది ప్రముఖుల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 20 :

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వచ్చే సాధారణ ఎన్నికలలో హైదరాబాదు నుంచిగాని, సికిందరాబాదునుంచిగాని లోకసభకు పోటీ చేయాలని గట్టిగా కోరుతూ, రాజధానిలోని 14 మంది ప్రముఖవ్యక్తులు శ్రీనెహ్రూకు నేడొక తంతి పంపారు. జాతీయ సమైక్యతకు, ఐకమత్య సాధనకు యిది ఎంతో అవసరమని వారు సూచించారు.

వీరిలో డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్, బిపిజాన్ సుభాన్, సర్దార్ చమన్ సింగ్, మేయరు శ్రీ రామమూర్తి నాయుడు ప్రభృతులు కలరు. శ్రీ నెహ్రూ గత ఎన్నికలలో అలహాబాదు నియోజకవర్గంనుంచి పోటీ చేశారు. జాతీయనాయకులు తమ జన్మస్థానాల నుంచిగాక, తదితర నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని కాంగ్రెసు ఒకప్పుడు సూచించింది. కాని ఆ సూచన యింకా ఆచరణలోకి రాలేదు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు 'దసరా' శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ తంతిలో ఈ క్రిందివిధంగా అభ్యర్థించారు:

"ఇక్కడి ప్రజల భావాల కనుగుణంగా, మీరు జంట నగరాలయిన హైదరాబాదునుంచిగాని, సికిందరాబాదునుంచిగాని లోకసభకు పోటీ చేయవలసినదని మేము కోరుతున్నాము. జాతీయసమైక్యతకు, ఐకమత్య సాధనకు ఇది అవసరమని మేము భావిస్తున్నాం. మీరింతవరకు ఉత్తర భారతదేశంలో మాత్రమే ఎన్నికలలో పోటీ చేశారు. ఈసారి దక్షిణప్రాంతంనుంచి పోటీ చేయవలసిందిగా మిమ్మలను అభ్యర్థించే అవకాశం మాకు కలిగింది"

ఉత్తరదక్షిణ ప్రాంతాలకు శ్రీ నెహ్రూ 'వారధి'లాంటివారని జాతీయ సమైక్యతకు వారు మహత్తర సాధనభూతులని ఆ తంతిలో పేర్కొన్నారు.

తంతిమీద సంతకంచేసినవారిలో ఈ క్రిందివారు కూడా వున్నారు: శ్రీ జె.వి. ముల్యాలవారు, శ్రీ నవాబ్ సయ్యద్ జింగ్ (మాజీ ప్రధాన న్యాయమూర్తి, హైదరాబాదు), డా॥ అభ్రార్ అహమ్మద్, శ్రీ కె. వి. ముదిరాజ్ (మాజీ మేయరు), శ్రీ గోపన్ అలీఖాన్, శ్రీ నవాబ్ నజీర్‌యార్ జంగ్, శ్రీ భీమసత్యన్నారాయణ, శ్రీ పహాబుద్దీన్ అహమ్మద్, శ్రీ రంగపాండు (మాజీ మేయరు).

హైదరాబాదు నగరప్రముఖులతో ప్రతినిధివర్గమొకటి త్వరలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకుని, తమ అభ్యర్థనను వివరిస్తారు.

డాక్టర్ అగుటకు!
ఇంటియందు పోస్టుద్వారా హోమియోపతి చదువుకొని, ఎం.డి. హెచ్.డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వెంటనే వ్రాయండి:
TAGORE HOMOEOPATHIC COLLEGE & HOSPITAL, (APM), Bahadurgarh, Near Delhi.

పండిత
డి. గోపాలాచార్యులవారి
ఔషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ట్రావెల్) లిమిటెడ్
మదరాసు-17

శ్రీ శ్రీ శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానము, అన్నవరము, తూర్పుగోదావరిజిల్లా, ఆఫీసు ఫోను నెం. 6. సత్రం ఫోను నెం. 7.

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా, అన్నవరం గ్రామములోని "రత్నగిరి" పై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దర్శనార్థమై వచ్చు భక్తులు సౌకర్యమునకు గాను అన్నవరం రైల్వేస్టేషనునుండి అన్నవరం గ్రామములోని సత్రములకున్నూ, సత్రములనుండి "రత్నగిరి" (కొండ) పైకిన్నీ రైలువచ్చు అన్ని వేళలయందున్నూ శ్రీ దేవస్థానమువారిచే ది 9-10-61 వ తేదీ నుండి బస్సునడుపబడుచున్నది గాన తెలియజేయడమైనది.

శ్రీ రాజా బి.వి. గోపాలరావు బహద్దరు,
శ్రీ దేవస్థానవంశిపారంపర్యధర్మకర్తలు
శ్రీ రావు చినవెంకటరావు బి.యస్.సి.
శ్రీ దేవస్థానము మేనేజరు.

చెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు గాను శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారి వలన సీలు చేసిన టెండర్లు 23-10-61 సాయంకాలము 4 గంటలవరకు స్వీకరింపబడును. నూటికి 5% వంతున డిపాజిట్టు చెల్లించవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. టెండర్లు 23-10-61 తేది సాయంకాలము 5 గంటలకు హాజరుగావుండిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండర్లు పంచాయతివారి అంగీకారమునకు లోబడి అర్హతగల వారికి యివ్వబడును. మిగతా వివరములు ఆఫీసు పని చేయు కాలమున తెలిసికొనవచ్చును.

పని పేరు.	ఎస్టిమేటు మొత్తము
(1) తేరువీధిరోడ్డుకు ఇంప్రూవుమెంటు చేయుట	రు. 1725
(2) మెయిన్‌రోడ్డుకురిపేరీలు	2000
(3) రీడింగు రూముపద్ద రోడ్డు రిపేరి	1200
(4) బందెలుదొడ్డిపద్ద రోడ్డు రిపేరి	1150
(5) పేట బావిరిపేరీ.....	300
(6) పక్కలరామయ్య యింటి పద్దనుండి పేటబండ వరకు రస్తాకురిటెయినింగు వాల్ రిపేరి చేయుట	880

(సం) కె. రామచంద్రారెడ్డి,
కార్యనిర్వహణాధికారి.
ముడకశిర గ్రామపంచాయతి (అనంతపురముజిల్లా) 4-10-61.

మద్రాసు రేసులు 1961-62
[ఎస్. ఐ. టి. సి. రేసింగు రూల్సు క్రింద]
పందెముల తేదీలు
నవంబరు సమావేశము :—5, 12, 19 & 26 నవంబరు 1961
డిశంబరు సమావేశము :—3, 10, 17. 24 & 31 డిశంబరు 1961
జనవరి సమావేశము :—7, 13, 14, 21, 26 & 28 జనవరి 1962
ఫిబ్రవరి సమావేశము :—4, 11, 18, & 25 ఫిబ్రవరి 1962
మార్చి సమావేశము :—4, 11, & 18, మార్చి 1962
గిండి, మద్రాసు—32 } డి. ఆర్. డోగ్రా, కార్యదర్శి, మద్రాసు రేసు క్లబ్.

ఫిలింవారం
మద్రాసు
7.13 నవంబరు, 1961
రెండవ అంతర్జాతీయ ఫిలిం ఉత్సవములో బహూకరింపబడిన ఫిలిములు
అశోక్ * న్యూ ఎలిఫిన్‌స్టన్
ఓడియన్ * సాహని * సన్
థియేటర్లలో ప్రదర్శింపబడును.
ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ యిండియా
వారి సహకారంతో
మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ & బ్రాడ్‌కాస్టింగ్
వారిచే ఏర్పాటుచేయబడినది.
DA 61/428

జపాన్ పద్ధతి వ్యవసాయ క్షేత్రాలు

ఏప్రిల్ నుండి మూడు ప్రారంభం

టోకియో, అక్టోబరు 17: వ్యవసాయ సాంకేతిక విజ్ఞానములో సహకారమునకు సంబంధించి భారత్, జపాన్‌లు త్వరలోనే ఒక ఒప్పందానికి రానున్నాయి. ఈ సహకార పథకము క్రింద భారతదేశములో జపాన్ పద్ధతి వ్యవసాయ క్షేత్రాలు మూడింటిని ఏర్పాటుచేస్తారు.

జపాన్ ప్రభుత్వ పరిశీలనాబృందము వచ్చే నెల భారతదేశము వచ్చి పథకము వివరాలను తయారుచేస్తారు. ఈ క్షేత్రాలు ఏప్రిల్ నుండి ప్రారంభమవుతాయనుకుంటున్నారు.

ఈ క్షేత్రాలలో ఒకటి పాట్నాలో, రెండవది సంబల్‌పూర్‌లో మూడవది బొంబాయి, లేదా కలకత్తా సమీపములో ఉంటాయి.

ప్రతికేంద్రములోను అయిదు జపాన్ వ్యవసాయ కుటుంబాలు రీ హెక్టార్ల భూమిని కౌలుకు తీసుకొని వరి పండించే విధానములో భారతీయులకు శిక్షణ ఇస్తారు.

జపాన్ పద్ధతి సమూనా వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకు జపాన్ పూనుకొనడము ఇదే ప్రథమము. ఇంతవరకు జపాన్, సింహళము, పాకిస్తాన్‌లలో వ్యవసాయ శిక్షణ కేంద్రాలనుమాత్రము నిర్వహిస్తోంది. భారతదేశము కోర్కెను పరించి జపాన్ ఈ నూతన ప్రయోగానికి పూనుకుంటున్నది.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
రిజిష్టర్డు ఆఫీసు: స్టీల్‌క్రేట్ హౌస్, 4వలంతస్తు, దిన్‌షావాచార్‌రోడ్డు, బొంబాయి-1.
అండమాన్సు/మద్రాసు సర్వీసు
m. v. "అండమాన్స్"
పై నౌక ప్రయాణీకులతో పోర్టు బ్లయర్ నుండి మద్రాసు లేవునకు 22-10-61 తేదీన మ॥ 12 గంటలకు చేరగలదు. నౌక లేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి వెంటనే నార్తు క్వేలో దింపబడుదురు. ఏజెంట్లు:
కే.పి.వి.ఎస్. షేక్ మహమ్మద్ కాదర్ అండ్ కంపెనీ.
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ
రీజనల్ డైరెక్టరు (ఫుడ్) దక్షిణ ప్రాంతము, మంగళవిలాస్, 20, బజ్ అవిన్యూ, మైలాపూరు, మద్రాసు-4 వారు, తాడేపల్లిగూడెములోని సెంట్రల్ స్టోరేజి డిపోలో 1-12-61 తేదీనుండి లేక ప్రభుత్వము తిరువాత నిర్ణయించు తేదీనుండి, ఆహార ధాన్యములు, పిండి, పంచదార, ఎరువులు, మరియు యితర సరకులు, గోనె/ట్వయిన్ చేర్చు నిర్వహించుటకు కూలీలు మరియు రవాణా పనులకు తేది 2-11-61 పా॥ 4 గం॥లలోగా సీలు చేసిన టెండర్లు దాఖలు చేయగోరుచున్నారు. టెండరు ఫారం ఖరీదు రు. 5/- ఇతరవివరములకు 21-10-61 తేదీగల "ఇండియన్ ట్రేడ్ జర్నల్" చూడవలెను.
DA 540(27)/61



పెన్నపురి ఆంధ్ర మహాసభ దసరా ఉత్సవాల సందర్భంలో జరిగిన నాటిక పోటీలలో శ్రీ భీమిడిపాటి రాధాకృష్ణగారి "మన స్వాతంత్ర్యాలు" ఉత్తమ ప్రదర్శనగా ప్రథమ బహుమతి పొందింది; విజయనగరం ఆంధ్రా కల్చరల్ క్లబ్ వటీనటబృందం దీన్ని ప్రదర్శించింది. కూర్చున్నవారు: (ఎడమనుంచి) శ్రీ డి. కనకరాజు శ్రీ కే. వి. శేషారావు (డైరెక్టర్లు) శ్రీ యస్. ఈశ్వరరావు, శ్రీ యస్. యం. భాషా; వెనుక వరుస: శ్రీమతి వై. కౌసేశ్వరి దేవి, (ఉత్తమ నటనకు తృతీయ బహుమతి) శ్రీ టి. యస్. ప్రకాశరావు, శ్రీమతి యస్. సూర్యకుమారి.

క్రీడారంగం

జాతీయ బాక్సింగ్ పోటీలకు ఆంధ్ర జట్టు

హైదరాబాద్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 20:

డిసెంబరు 15 వ తేదీనుంచి 18 వ తేదీవరకు జబల్‌పూర్‌లో జరుగగల జాతీయముష్టియుద్ధం పోటీలకు ఒక జట్టును పంపేందుకు ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ సంఘం నిర్ణయించింది.

నవంబరు రెండవ వారంలో యిక్కడ జరిగే ఛాంపియన్‌షిప్ పోటీల నుంచి రాష్ట్రద్వంద్వయుద్ధ ప్రతిభలను ఎన్నుకొంటారు.

ఇతర వివరాలు సంఘ కార్యదర్శి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్‌వద్ద లభించగలవు.

హైదరాబాద్‌లో సోకర్ టోర్నమెంటు

హిరోస్ క్లబ్ చే నిర్వహణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 20: హైదరాబాద్ హీరోస్ క్లబ్ డైలీమిలాన్ ఫుట్‌బాల్ టోర్నమెంటు నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం అనుమతి యిచ్చింది.

ఎంట్రీలకు గడువు అక్టోబర్ 31 వ తేదీతో అంతమగుతుంది. రాష్ట్రసంఘానికి అనుబంధించబడిన అన్నిడివిజన్ల టీములు ఈ టోర్నమెంటులో పాల్గొనవచ్చు.

దరఖాస్తులు క్లబ్ గౌరవ కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్‌కు పంపవచ్చు.

రాష్ట్ర చతురంగం జట్టు ఎన్నిక

అఖిలభారత పోటీలకు

విజయవాడ, అక్టోబర్ 19: ఆంధ్ర రాష్ట్ర చతురంగసంఘ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణరావు క్రిందివిధంగా తెల్పుతున్నారు: వచ్చే డిశంబరు నెలలో హైదరాబాదునగరమున జరగబోవు అఖిలభారత చదరంగ ఛాంపియను షిప్ పోటీలలో పూర్వ ఆంధ్రరాష్ట్ర చదరంగసంఘ ప్రతినిధులుగ పాల్గొనుటకు కింద సుదహరించబడిన వారిని, ఆంధ్ర రాష్ట్ర చదరంగసంఘ కార్యనిర్వాహకవర్గము 11 వ తేదీన జరిపిన సమావేశమున స్థిరపరచెను. వీరు గత జూను నెలలో గుంటూరు నగరమున జరుపబడిన 6 వ ఆంధ్రరాష్ట్ర చదరంగ ఛాంపియన్‌షిప్ పోటీలయందు కిందిస్థానములనాక్రమించారు.

శ్రీ డి. వి. రంగారావు (ఏలూరు), శ్రీ జి. కుటుంబరావు (కంకిపాడు), శ్రీ వి. జి. కె. మూర్తి (విజయవాడ), శ్రీ వి. విశ్వనాథశాస్త్రి (గుంటూరు), రిజర్వు: శ్రీ పి. తిలక్ గుంటూరు.

విజయవాడ రిక్రియేషన్ క్లబ్

విజయవాడ, అక్టోబరు 19: న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్ విజయవాడ సర్వసభ్య సమావేశము 15-వ శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఆ సందర్భమున ఈ క్రింది కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ పి. ముకుంద్, అధ్యక్షుడు శ్రీ జి. ఉపేంద్ర కార్యదర్శి, కెప్టెన్ శ్రీ పి. అదిమూర్తి, కార్యదర్శి శ్రీ కె. బసివిరెడ్డి, కోశాధికారి.

జయశ్రీ జట్టు విజయం

పెద్దాపురంలో శ్రీ ముప్పవారి బంగ్లాలో 14, 15, 16 తేదీలలో తూర్పుగోదావరిజిల్లా బాల్ బాడ్‌మింటన్ సంఘ యాజమాన్యమున జిల్లాలోని అనుబంధ క్లబ్బులకు పోటీలు జరిగినవి. నవంబరు నెలలో నూజివీడులో జరుగబోయే అంతరజిల్లా పోటీలకు తూర్పుగోదావరి జిల్లానుండి 7 గురు గల జట్టును ఎన్నుకొనుటకు ఉద్దేశించి యీ పోటీలు జిల్లా సంఘము వారు నిర్వహించిరి. మొదటిరోజు ఉదయమున పోటీలు ప్రారంభిమైనవి. రాత్రి అనుబంధ క్లబ్బుల సర్వసభ్య సమావేశము జరిపది. లోగడ ఏర్పాటు చేసిన హెడ్ హాక్ కమిటీ నిర్ధారించి 61-62 సంవత్సరమునకు అధ్యక్షులుగ డాక్టరు ఎ. యస్. బాపిరాజును, కార్యదర్శి మరియు కోశాధికారిగ శ్రీ ముప్పవ సోమరాజును; సహాయ కార్యదర్శులుగ యస్. ఎ. రామారావు; కోటి రామలింగస్వామిగార్లను ఏకగ్రీవముగ ఎన్నుకొనిరి.

ఆంధ్రాబాక్ బాడ్‌మింటన్ అసోసియేషన్‌కు ముప్పన రామారావు అధ్యక్షులుగా ఎన్నుకొనబడుటవల్ల సంఘము మరింత ఉచ్చస్థితికి రాగలదని నిన్న, సంఘమునకు స్పోర్ట్సు కౌన్సిల్ ద్వారా మరింత హెచ్చు ఆర్థిక సహాయము లభించేటట్టు ప్రయత్నించవలసినదిగ పలువురు వక్తలు ఉపన్యసించారు. సహాయ కార్యదర్శి కోటిరామలింగస్వామి బాడ్‌మింటన్ ఆట పూర్వ చరిత్రను విశదీకరించుచూ ఆటస్థాయిని క్రీడాకారులు పెంపొందించుట ప్రయత్నించవలసినదనిన్నీ, యీ ఆటకు భారతదేశములో ఉన్నతి స్థానము చేకూరేలా మనం తీవ్రమైన కృషి చేయవలసినదని కోరారు. శ్రీ రామారావుగారు కృతజ్ఞత తెలియపర్చుచూ రాష్ట్రసంఘమునకు స్పోర్ట్సు కౌన్సిల్ ద్వారా ఎక్కువ ఆర్థికసహాయము లభించేలాగున ప్రయత్నము చేయగలనని చెప్పారు. సభాధ్యక్షులు, జిల్లా సంఘాధ్యక్షులైన డాక్టరు బాపిరాజు మాట్లాడిన పిదప సభ ముగిసినది. 16 ఉదయం జరిగిన ఫైనల్సులో "జయశ్రీక్లబ్" - కాకినాడవారు "యూనియన్ డేస్ అమిస్" యూనాంవారిని సులభముగా ఓడిలచి ఛాంపియన్‌షిప్ గెలుచుకొనిరి. తదనంతరము న్యాయనిర్ణేతలు సమావేశమై నూజివీడులో జరుగబోయే అంతరజిల్లా పోటీలకు పంపుటకు యీ క్రింది ఏడుగురిని ఎన్నుకొన్నారు. (1) యస్. ఎ. రామారావు (కాపెన్) (2) ఆర్. వి. అప్పారావు (3) ఆర్. శేషారావు (4) టి. రామమోహన్‌రావు (5) పి. బసవయ్య (6) ఎ. సూర్యనారాయణమూర్తి (కీ క్లే) (7) పి. చిబబ్బాయి ఫైనల్సులో గెలిచినవారికి ఓడినవారికి బాగుగా ఆడిన క్రీడాకారులకు వెండికప్పలు, యోగ్యతా పత్రములను రాష్ట్ర సంఘాధ్యక్షులైన శ్రీ ముప్పవ రామారావు గారు పంచిపెట్టిరి. టీమ్ మేనేజరుగా నూజివీడు వెళ్లుటకు డాక్టరు బాపిరాజును నిర్ణయించారు.

నూజివీడులో చెదురుదు పోటీలు

నూజివీడు, అక్టోబర్ 17: స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యమున నూజివీడులో 10 వ అఖిల భారత వెంకురుదు పోటీలు విజయవంతంగా సాగుతున్నాయి. గత పది సంవత్సరములనుండి ఈ క్లబ్ ఆధ్వర్యమున ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ యేడు మొత్తం 85 టీములు పాల్గొన్నాయి. ఇంతవరకు సెమీఫైనల్సు వరకు పోటీలు జరిగినవి. కాటూరు, విజయవాడ, సదరన్ రైల్వే, పునుకొల్లు టీములు ఈ ఘట్టం చేరుకొన్నవి.

ఎమ్. సి. సికి ప్రథమ విజయం

లాయ్యూర్, అక్టోబర్ 19: గవర్నర్ ఎవిలెన్ జట్టుకు, ఎమ్. సి. సి (ఇంగ్లండు) జట్టుకు మూడురోజుల పాటు యిక్కడ జరిగిన క్రికెట్ పోటీలో ఎమ్. సి, సి 29 పరుగులతేడాకు గెలుపొందింది.

స్కోరు: ఎమ్. సి. సి 252; 106.
గవర్నర్స్ ఎలెవన్: 119; 210.
పాకిస్తాన్‌లో ఎమ్. సి. సి. జట్టుకు ఇదే తొలివిజయం.

జీవిత భీమాసంస్థ బోనసు ప్రకటన

బొంబాయి, అక్టోబరు 18: 1957, 1959 సంవత్సరాలలో విడుదలచేసిన భీమారేట్ల పై జీవితబీమా సంస్థ నేడు బోనసు ప్రకటించింది. పూర్తి జీవిత భీమా మొత్తం వెయ్యి రూ॥లకు సంవత్సరానికి రూ. 16 లు, ఎండోమెంటు మొత్తం వెయ్యి రూ॥లకు సంవత్సరానికి రూ. 12-50 నుపై బోనసు ఇస్తారు.

పూర్వపు 245 భీమా కంపెనీలను 25 తరగతులుగా విభజించారు. జీవితభీమా సంస్థ పట్టాలు అదే తరగతిలో చేర్చబడిన కొన్ని కంపెనీల పట్టాలకు సంబరు 10 ముఖ్య సూచికగా ప్రత్యేకించబడినది. మిగతా 24 తరగతులకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క సంబరు సూచికగా యివ్వబడినది. ఆయా సూచికలకు 10 కి గల నిష్పత్తి, ఆయా తరగతులకు వర్తించే బోనసు రేట్లకు, సంబరు 10 ముఖ్య సూచికగా కల తరగతికి వర్తించే బోనసు రేట్లకు గల పరస్పర సంబంధాన్ని తెలియజేయును. పూర్వపు భీమా కంపెనీల తరగతులను వివరిస్తూ 14 వ తేదీ వార్తాపత్రికలలో ప్రకటన వెలువడింది.

1957 డిశంబరు 31 వ తేదీకి రు. 1472.81 విలువగల 56.83 లక్షల పట్టాలు మదింపు చేయబడినవి. దీనివల్ల రు 30.24 కోట్లు లాభం తేలింది. ఇందులో రు 1.45 కోట్లు క్రింద ప్రభుత్వానికి ప్రత్యేకించబడినది. రు 1.23 కోట్లు పట్టాదారులకు ఇంటరిమ్ బోనసుగా చెల్లించారు. భాగస్వాములయిన పట్టాదారులకోరకు మిగతా రు. 27.56 కోట్లు ప్రత్యేకించారు.

1959 డిశంబరు 31 వ తేదీకి రు. 1997.15 కోట్లు విలువగల 69 29 లక్షల పట్టాలు మదింపు చేయబడినవి.

పై రెండు సంవత్సరాల మదింపువల్ల తేలిన మొత్తం లాభంలో అంచనా వేసిన ఆదాయపుపన్ను బకాయిలు పోను, మునుపటి మదింపు రు 18.70 లు కలుపగా మొత్తం రు 26.08 లాభం తేలింది. ఇందులో ప్రభుత్వ వాటా క్రింద రు 1 28 కోట్లు, ఇంటరిమ్ బోనస్ క్రింద రు 33 లక్షలు, భాగస్వాములయిన పట్టాదారులకు రు 24 47 కోట్లు ప్రత్యేకించబడినది.

1957 అంతానికి రు. 27.56 మదింపు ఫలితముండగా, 1959 అంతానికి రు 24 47 మాత్రమే ఎందుకున్నదో కారణాన్ని వివరిస్తూ, 1957 అంతకుముందున్న మొత్తం రెండేళ్ళకు పైగా పూర్తి చేసినదని, అయితే 1959 అంతమందున్న మొత్తం సరిగా రెండేళ్ళకు పూర్తి చేసినదని భీమాసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. డి. శ్రీనివాసన్ తెలియజేశారు.

విధురలో కాంగ్రెస్ పి. ఎస్. పి. ల కొట్టాట

త్రివేంద్రం, అక్టోబర్ 16: నిన్న ఇచటికి 20 మైళ్ళ దూరంలోని విధుర వద్ద కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పక్షాలకు చెందిన రెండువర్గాల మధ్య సంఘర్షణ తీవ్రతరంగా మొత్తం 19 మంది గాయపడ్డారు.

ఈ సందర్భంలో పోలీసులు 26 మందిని అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

శ్రేయోరాజ్యంలో న్యాయవాదుల బాధ్యత

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాలు

మద్రాసు, అక్టోబరు 15: "పార్లమెంటు, రాష్ట్రశాసనసభలు నిరంతరం శాసనాలను చేస్తున్నారు. ఈ శాసన నిర్మాణములో నిర్మాణాత్మకమైన కృషి చేయవలసిన బాధ్యత న్యాయవాదుల పైన వున్నది" అని ఇవాళ ఉదయం మద్రాసు రాష్ట్ర న్యాయవాదుల సభకు అధ్యక్షతతి వహిస్తూ మైసూరు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ విట్టూరు శ్రీనివాసరావు చెప్పారు.

మహాసభను ప్రారంభిస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్ సంక్షేమ రాజ్యములో న్యాయవాదుల బాధ్యతలను వివరిస్తూ, శాసనాలోని లోపాలను అన్వేషించి ప్రజల ఇబ్బందులను తొలగించుటకుగాను ప్రతిచోటా న్యాయవాదుల సంఘాలు ఏర్పాటు కావాలని సూచించారు.

మైలాపూర్ వై. యం. ఐ. ఎ. లో జరిగిన సమావేశమునకు 200 మంది ప్రతినిధులే గాక హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేటు జనరలు ప్రముఖ న్యాయవాదులు హాజరయ్యారు.

రాష్ట్ర న్యాయవాదుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. రాజా అయ్యర్ స్వాగతోపన్యాసములో అఖిలభారత న్యాయవాదుల సంఘంతోపాటు ద్రవిడస్థాన్ న్యాయవాదుల సమాఖ్య ఏర్పాటు కావాలని సూచించారు. మద్రాసు న్యాయవాదుల సమాఖ్య పద్ధతిని ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రాలు అనుసరించవచ్చని, దక్షిణభారత న్యాయవాదుల సమాఖ్యగా ఏర్పడి సమావేశాలు వివిధ కేంద్రాలలో జరగాలని సూచించారు.

న్యాయవాదుల బాధ్యతలు చాలా గురుతరమైనవంటూ శ్రీ రామచంద్ర అయ్యర్ ఇంకా ఇలా చెప్పారు:—"దావాలకు ఖర్చు, పార్టీలకు అసౌకర్యాలు ఇల్లాగే వుంటే న్యాయస్థానాల ఎడల ప్రజలకు విశ్వాసము తగ్గిపోతుంది. ఈ చిక్కులను తగ్గించవలసిన బాధ్యత న్యాయవాదులపైన వుంది. లీగలు సహాయం ఇచ్చి పేదవారి హక్కులను కాపాడాలి. ఉచిత సహాయమును సమర్థులైన వారిద్వారా ఇప్పించాలి. న్యాయవాదులు ఆర్థికస్థితిని ఎల్లచక్కబర్చడమూ అనేవి తీక్షణ సమస్యగావుంది. ప్రస్తుత స్థితినిగూర్చి న్యాయవాదుల సంఘాలే విచారించి కారణాలను అన్వేషించాలి; వృత్తిలో పోటీని నివారించి ప్రమాణాలను పెంపొందించాలి.

సమర్థమైన న్యాయవాది వ్యవస్థయే స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యములకు పెట్టని కోట. ఈ వ్యవస్థ క్షీణించకుండా చూడవలసిన బాధ్యత పౌరుల మీద వుంది."

న్యాయవాద వృత్తి అభివృద్ధికి గాను పందవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచేయాలని మద్రాసు ప్రధాన న్యాయమూర్తి చెప్పారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: భారత దేశం నూతన సిరీయా ప్రభుత్వాన్ని గుర్తిస్తూ వారం పదిరోజులలో ఒక ప్రకటన చేయగలదని అధికారికంగా నేడు కడ్డ తెలియజేశారు.

"షాంబేతో సమితి ఒప్పందాన్ని అంగీకరించము"

కాంగో విదేశాంగమంత్రి శ్రీ బొంబోకో

స్పష్టీకరణ: సమితిపై రష్యా ఆరోపణ

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 17: కమితికి, కటాంగాకు మధ్య సెప్టెంబరు 21 వ తుదిరిన యుద్ధ విరమణ ఒప్పందమును అమలుజరిపేందుకు గత వారాంతం ఉభయపక్షాలప్రతినిధులు సంతకాలు చేసిన అధికార పత్రాన్ని కాంగో విదేశాంగమంత్రి శ్రీ జస్టిన్ బొంబాకో నేడు ఖండించారు. ఈ విషయాన్ని భద్రతామండలి ముందుంచేహక్కు తమ ప్రభుత్వానికి ఉన్నదన్నారు.

పత్రికావిలేఖరులతో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధవిరమణ ఒప్పందం ముసాయిదాను ఇక్కడి సమితి సచివాలయం ఇంకా ఆమోదించలేదు. ఒప్పందంను తాము చేసుకున్నదిగా కాంగో కేంద్ర ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించదు. కాంగో సమస్యలు, ఒప్పందం అనులను ఆమోదించకూడని స్థితిని సమితి సచివాలయం బాగా అర్థము చేసుకుంటుందని ఆశిస్తున్నాను. యుద్ధవిరమణ ఒప్పందంలో ఖైదీల పరటా, కటాంగాలోని కొన్ని స్థావరాలనుంచి సమితి సైన్యాల ఉపసంహరణలు కూడా వున్నవి.

కాంగోలో సమితి చర్య ఫలించకపోతే, కటాంగా విడిపోకుండా చేసిన మా శాంతిపూర్వక సుస్థిరతను కాపాడుకునేందుకు మాకు యితరదేశాలనుండి ఎలాంటి సహాయం లభించినా అంగీకరించేందుకు అన్నివిధాల ప్రయత్నించేందుకు సిద్ధంగా వున్నాము.

కటాంగా ప్యూడీవంలో వున్న 191 మంది సమితిసైనికులకు ఏమైనా జరిగితే శ్రీ బోంబే, ఆయన ప్రభుత్వం దోషులుగా అంతర్జాతీయ న్యాయపీఠం ముందుంచబడుతారు. బోంబే తెదరింపులకు సమితి ఎలా తలవొగ్గుతున్నదో మాకు అర్థము కావడంలేదు. ఈ అంతర్జాతీయ దోపిడిని నిర్మూలించేందుకు సమితి సభ్యులకు, సమితికి తగినంత శక్తిసామర్థ్యాలున్నవి. మోసపోయేది కాంగోకాదు; సమితే."

రష్యా ఆరోపణ

కాంగోలోని సమితి (సైనిక) అధికారులు భద్రతామండలి తీర్మానాల నిర్లక్ష్యంచేసి, కటాంగాలో వాటికి వ్యతిరేకమైన చర్యతీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రష్యా నేడు ఆరోపించింది.

"కటాంగాలో సామ్రాజ్యవాదుల కిరాయి మనుషులు అధికారాన్ని తమ చేతుల్లో పెట్టుకొని కటాంగా విలీనానికి అవకాశం కల్పిస్తున్నారు. భద్రతామండలి తీర్మానాలు మేరకు చర్యతీసుకొనకపోవడం ఎమాత్రం తీర్మానము కాదు. అందుకు భిన్నంగా కిరాయి సైనికుల ఉనికిని గుర్తించేట్లుగా కన్పట్టే ఒప్పందాన్ని సమితి కుదుర్చుకున్నది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని సమితి ప్రధాన వ్యవస్థలేవీ పరిశీలించకపోయినా, యుద్ధ విరమణ ఒప్పందాన్ని భాష్యమైనట్లు అక్టోబర్ 6 వ వార్తలు పేర్కొన్నవి."

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం, అక్టోబరు 22:

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 అమరవాణి సంస్కృతి కార్యక్రమం 7-30 శ్యామలాదేవి: ఖయాల్ దేశి 7-45 సంగీతశిక్షణ 8-15 హిందీ వా. 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్ 8-35 సుబ్బన్న సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-0 "బచ్చోంకేలియే,

మ॥ 12-30 చిత్రజగత్ 1-0 రంగవల్లి-స్త్రీల కార్యక్రమము 1-45 విరామ సంగీతం 2-0 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉర్దూ వా. 2-20 బాలవినోదం 3-0 గోపన్న: సంగీత రూపకం.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 నగరవాణి 7-15 కన్నడశ్రోతలకు 7-30 నాటిక (హిందీ) 8-0 చిత్రసీమ 8-30 శ్యామలాదేవి: ఖయాల్ పూరియా 9-15 ఉర్దూ వా. 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 శ్యామలాదేవి: తుమ్రీ 10-0 జంత్రి సమ్మేళనం: ఎ. ఐ. ఆర్. వాద్యబృందం 10-30 వాతావరణ సూచన.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 పర్వతి సేని వీరయ్యచౌదరి మారెళ్ళ కేశవరావు: వయోలిన్.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం: సాంబైవైద్యనాథ భాగవతార్ 2-20 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పర్వతి సేని వీరయ్యచౌదరి రాగం, తానం, పల్లవి 8-00 విజయవాడవలె 9-15 రాగలక్షణం: కేదారం ప్రసంగం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 శ్రీనాథయుగము-నాటిక 10-15 హైదరాబాద్ ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని 6-55 ప్రసార విశేషాలు 7-15 అమరవాణి-సంస్కృతి కార్యక్రమము 7-30 శ్యాగరాజ కృతిసమారాధనం: 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా 8-30 పాలవెల్లి-చిన్నపిల్లల కార్యక్రమల.

మ॥ 12-30 రామవరపు సుబ్బారావు వీణ 1 మారవికా కౌవాక్ 1-30 లలిత సంగీతం.

సా॥ 6 గోపన్న- సంగీతనాటిక 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామ కార్య 7-15 గ్రామ కార్య 7-30 కల్పలత: శ్రీతిలకోరిన పాటలు 8 కాకినాడ సరస్వతీ గానసభ 9-15 లలిత సంగీతం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 శ్రీనాథయుగము-నాటిక 10-15 ఆకాశవాణి వాద్యబృందం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 భక్తిప్రాపల్ కల్ 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 పి. విశ్వనాథరావు వేణువు 8-00 మధుర గీతం 8-15 శీర్కాళి ఎస్

మాకన్న కటింగ్ మిషను, కత్తులు సాన పట్టబడును. ఓవరములకు ఈక్రింది అడ్రసుకు వ్రాయవలెను.
సాయిబాబ టైపుఫౌండ్రి
ఫ్రెంఆర్డ్ టైపు ఫౌండ్రి
స్టోనహౌస్ పేట, నెల్లూరు-2

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C'S

డిప్లామా కోర్సు కాలపరిమితి రెండు యేండ్లు, సర్టిఫికేట్ కోర్సు ఒక ఏడాది. డిప్లామా కోర్సుకు కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణత. సర్టిఫికేటు కోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి. (ప్రీ-యస్ లేక ఫెయిల్) మంచిజీతంగల చక్కని ఉద్యోగాలు. ప్రాస్పెక్టస్‌కు, దరఖాస్తునకు 85 నయా పైసా ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, 97, స్వామి నాయకన్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2కు వ్రాయవలెను.

సి. జి. బిందు మాధవరావు, బి.ఎస్.సి., బి.ఇ,ఎ.ఎం.ఐ.ఇ.(ఇండియా) ప్రిన్సిపాల్

శూలహారిణి

పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచియున్నను, యెంత సోడా పుష్పం సేవించివున్నను, ఏవయస్సులోయున్నను బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.
15 రోజుల మందు ఖరీదు రు. 20. రు. 5/- అడ్వాన్సు పంపవలెను.
అనుభవ వైద్యశాల
హెడ్డాఫీసు: నెల్లూరు, ఫోన్ నెం. 71.
బ్రాంచి:
177, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు 1

దొంగలనుండి, అడవి మృగాలనుండి మిమ్ము కాపాడుకొనండి. ఈ పిస్టల్ వనభోజనములకు, విలాస ప్రయాణములకు, నాటకములకు ఉపయోగమైనది. ఆరుమార్లు వరుసగా పేలును. ఖరుపు లేదు. మిలుమిట్లు గొలిపే మంటలు. మిమ్ము అపాయమునుండి రక్షించును.

	నెం. 777	888
ధరలు:	రు. 8	10

50 తూటాల ఆటోమేటికి రివాల్వర్ నెం. 999 రు. 15
25 తూటాలు ఉచితం. అదన 100 తూటాలు రు. 5 లెదర్ కేసు రు. 6 హోల్స్టర్ రు. 2
JAPANESE AGENCY,
Ashwani House, Cawasji Patel St.
Bombay-1.

సగంధరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్విస్ నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటీ. సైజు 10½"



జ్యూయెల్ క్రోమ్ రు. ~~24~~ 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~30~~ 48.
17 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~101~~ 58.
21 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~120~~ 63.
పైదరహరించిన ఏ వాచీకైనా రోల్డ్‌గోల్డ్ కేసు మిత్రం రు. 5/- ఆరసం, రపాలా అద్దాలు రు. 2/- ఏవెంట్లు కావలెను. కేటలాగ్ కోసం వ్రాయండి.
ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1



చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్‌లో నిర్మించబడిన ఎలక్ట్రిక్ రైలు ఇంజనును 14 వ ప్రధాని శ్రీ నెహ్రూ ఆవిష్కరించారు. ఆ సందర్భంలో ఆ ఇంజను యొక్క నమూనా ప్రధానికి బహూకరింపబడినది.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్ననిధి సేకరణ కృషిని విత్తరణ శీలురైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

నేటి విరాళాలు

మద్రాసు, అక్టోబరు 20: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు.

దేవాదాయశాఖ కమిషనర్, శ్రీశైల జీర్ణోద్ధరణసంఘ కార్యదర్శి, కోశాధికారియైన శ్రీ పైడి లక్ష్మయ్యద్వారా వసూలు :—

తిరుమల తిరుపతి కల్యాణకట్ట మిరాశిదార్, సంఘం ధర్మకర్త, కల్యాణకట్ట ధర్మకర్త పంతులుగారి శివరామయ్య 1116-00

శ్రీ పి. వి. ఆర్. శర్మ (హైదరాబాద్) ద్వారా వసూళ్లు :—
భూపతిరాజు సుబ్బలాతిరాజు, పేండ్రి 25-00
జి. రంగరాజు, జువ్వలపాలెం 25-00
కంబూరి వెంకటనరసింహరాజు, పొత్తుమర్రు 10-00
మాగంటి అంకినీడు, గుడివాడ రు 5
చదలవాడ పిచ్చయ్య, బెజవాడ రు 5
సుంకర కనకరావు, బెజవాడ రు 5;
డా. ముక్కచిల్లి విశ్వనాథం ద్రాక్షారామం 25-00
పేటూరి కామయ్యబ్రదర్స్ కాజేనికోన 10-00

బెల్లంపూర్: ఎస్. రామారావు 2, ఎస్. వి. రాజు, కె. సర్వేశ్వరరావు, కె. వై. సంధి, వి. ఎస్. ఎం. దేవదాతలా రు 1.

శ్రీమతి ములుకుట్ల లక్ష్మీనరసమ్మ, రామర్లకోట 5, తేనాలి: పామర్తి లక్ష్మీపతి 2, పామర్తి సుబ్బరావమ్మ 2, పామర్తి విద్యాధర్ 1, ఎం. రామారావు నిజామాబాద్ 5, శ్రీమతి ఎల్. లక్ష్మీబాయ్ (ఇంగ్లీషుపాలెం) మచిలీపట్నం 5, తాళ్లూరు కృష్ణయ్య నెల్లూరు 5, జి. వెంకటకృష్ణయ్య ఉదయగిరి 5, వాల్తేరు: పి. సోమసుందరరావు, బి. శేషారావు, ఆర్. అనంతనారాయణ, ఎన్. అప్పారావు (తలా రు 1) ఎ. లక్ష్మీబాయ్ బర్హంపూర్ 4, రంగాకృష్ణమూర్తి ఖమ్మం 3, కీ॥ శే॥ శ్రీ అరమద్దర్ రాజారామ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఎ. మలహారిరావు (ఎల్లందేపేట), వరంగల్ రు 2; కె. నారాయణ, కలాసిగూడా; ఎం. గురువారెడ్డి, బాబుసానిపల్లి; కందుకూరు సమితి ఎలిమెంటరీస్కూలు; ఒ. వి. సుబ్రహ్మణ్యం, నరసాపూర్; అమ్ములమోహన పిఠల్ హేముశ్వరచంద్ర విద్యాసాగర్, మంతెనవారిపాలెం; కె. కృష్ణమూర్తి, హైదరాబాద్; డి. కోదండన్, రేణిగుంట; కె. నరసింహారావు, సుబ్బవరం (తలా రు 2)

తిడికమల్ల వెంకటసుబ్బయ్య, ఏటముక్కల రు 11; టి. వి. కృష్ణారావు, పత్రికాధర పూర్; డి. భారతి (హెడ్మిస్ట్రెస్), సోంపేట, రావిపాటి వెంకట కమలకుమారి, త్రిలోచనాపురం; కె. వి. రాఘవరావు, విశాఖపట్నం; కొనపాల సత్యనారాయణ, భద్రిగ్రామం; రావిపాటి సావిత్రి, త్రిలోచనాపురం; రావిపాటి జగన్మోహనరావు, త్రిలోచనాపురం; పి. రామిరెడ్డి, తిరుపతి (తలా రు 1).

హైదరాబాద్ నియో మైనూర్ షాప్ ప్రొప్రైటరు బి. సీతారామరావుద్వారా: జె. రామకోటీశ్వరరావు, హైదరాబాద్ రు 10 జి. వి. నందురావు, హైదరాబాద్ 1; జి. కృష్ణమూర్తి, హైదరాబాద్ 1; గెలా కేశవరావు, ఖమ్మం 1; రాధాకృష్ణమూర్తి రు 2;

శ్రీమతి యెర్వటూరి సుందరమ్మ, రాజమండ్రి 2-00.

నేడు మనియార్డర్ల ద్వారా అందిన మొత్తం 141-34.

(వివరాలు రేపు ప్రకటించబడును.)

నేటి మొత్తం	1468-34
పాత మొత్తం	61,510-79
వెరసి	62,979-13

ప్రతి గ్రామంలోనూ భూమిపై సమష్టియాజమాన్యం ఉండాలి

వ్యవసాయదార్ల దుస్థితికి చిన్నకమతాలే కారణమని జయప్రకాశ్ సంఘం హెచ్చరిక

న్యూఢిల్లీ అక్టోబరు 20: వ్యవసాయము, వ్యవసాయదారులు, దీర్ఘకాలం దుస్థితిలో వుండటానికి చిన్న చిన్న కమతాలే కారణమని పైగా ఇట్టి చిన్న ఖండాల సంఖ్య కూడా చాలా ఎక్కువగానే వుందని, పరిశీలనా బృందం తమ నివేదికలో పేర్కొన్నది. శ్రీజయప్రకాశ్ అధ్వర్యాన భారత ప్రభుత్వం నియమించిన ఈ బృందం తమ నివేదికను కేంద్ర సమాజ వికాస శాఖకు సమర్పించింది. నివేదికలో గ్రామీణ పేదజనుల స్థితిగతుల అభివృద్ధికి ఇంకా ఈ క్రింది సూచనలను పేర్కొన్నది.

సాంఘిక ఆర్థిక స్వభావంగల ఈ లోటుపాటును సత్వరమే సవరించవలసి వున్నది. ఇందుకు భూమిపై గ్రామానికి సమిష్టిగా పెత్తనం ఇచ్చి నిర్వహణ వారికే వదలాలి. సాంఘిక న్యాయం ప్రసాదించడానికి వ్యవసాయాభివృద్ధికి గ్రామీణ పరిశ్రమల స్థాపనకు ఇదే పరిష్కారమార్గం. సమాజ వికాస కార్యక్రమంలో భూమిపై గ్రామం సమష్టి యాజమాన్యం గురించిన ప్రచారం విరివిగా జరగాలి."

"పౌర అవసరాలకు సంబంధించిన పనులు చెంటనే ప్రారంభిస్తే గ్రామీణ పేదజనులకు సత్వరసహాయం లభిస్తుంది. భూసారరక్షణ, గట్ల నిర్మాణం, బంజర్ల సాగు కూడా ఇందులో భాగమే. నీటి వనర్ల నిర్మాణం, వరద నివారణచర్యలు, రోడ్డు పనులు, మొదలైనవాటివల్ల వీరికి నిరంతరం పని లభిస్తుంది. ఈపనులు కంట్రాక్టు పద్ధతిని కార్మిక సహకార సంఘాలకే ఇవ్వడం మంచిది."

"గ్రామాలలో పరిశ్రమల వృద్ధి ద్వారా ముందడుగు వేయవచ్చు. ఇవి ఎక్కడో కేంద్రీకృతం కాకుండా అన్నిచోట్ల సమానంగా నెలకొల్పాలి. సహకార పద్ధతిన గ్రామాలలోనే వాటా ధనం సేకరించి వీటిని ఏర్పాటు చేయవచ్చు. ప్రాంతీయ సంపదలను, అవసరాలను దృష్టిలో వుంచుకోవాలి."

"విద్యారంగంలో సహాయం కూడా ఎక్కువగా అందించాలి. హయ్యర్ సెకండరీవరకు ఉచితవిద్య, వసతి, భోజన సదుపాయాలు కలిగించాలి. ఉన్నత విద్యకు స్కాలర్‌షిప్పులివ్వాలి. ఉచితదుస్తుల్యాన్నపట్టు, పుస్తకాలు, పలకలు, మధ్యాహ్నభోజనం మున్నగునవసతులు ప్రాథమిక పాఠశాలల పిల్లలకు కలిగించాలి. గ్రామీణ పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులుకూడా గ్రామీణ పనులలో పాల్గొనాలి."

రేపు ఎన్నికల్లో కాంగ్రెస్ గెల్చిన జనసంఘం బలం పెరగవచ్చు

—ఇందిరాగాంధి అభిప్రాయం

లండన్, అక్టోబర్ 19: భారత్‌లో కాంగ్రెసుపార్టీ పరిస్థితి గత సాధారణ ఎన్నికల నాటికన్నా బాగాబలీయంగా ఉందని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

ఫిబ్రవరిలో రానున్న ఎన్నికలలో కాంగ్రెసు విజయం తథ్యమని ఆమె అన్నారు.

ఇక్కడి భారత విలేఖరులతో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ రానున్న ఎన్నికలలో జనసంఘం బలం కొంతపెరిగే అవకాశం ఉండటంఎడల అందోళనను వ్యక్తంచేశారు.

జాతీయ సమైక్యతా మహాసభ విషయం ప్రస్తావించి కొన్ని స్థూలమైన సూత్రాలు ఆమోదించటం జరిగిందనీ, అయితే వచ్చే నెలలో ఈ సమస్య చర్చించటానికి సమావేశ మౌతున్న ప్రాంతీయసంఘాలపై ఫలితం చాలవరకూ ఆధారపడిఉందనీ అన్నారు.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సాంస్కృతిక సంస్థ కార్యవర్గ సమావేశంలో పాల్గొనటానికిగాను శ్రీమతి గాంధి అక్టోబర్ 24 వ తేదీన ఇక్కడి నుండి పారిస్ వెళ్తున్నారు.

పురపాలక ఉపాధ్యాయ సంఘంవారి అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 16: ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గంవారు, కరువుబత్తెంను అసలువేతనం కలపుతూ ఏర్పాటుచేసిన కొత్తవేతనాల స్కేల్సుపట్ల అసంతృప్తిని ప్రకటించారు. ఈ నిర్ణయాలను పునః పరిశీలనచేస్తూ తాము కోరిన విధంగా స్కేల్సు నిర్ణయానికై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తి కరువుబత్తెమను అసలు వేతనంలో చేర్చి, వందరూపాయలకింది జీతం వారికి పది, వందకుమించిన వారికి ఇరవై చొప్పున కొత్త కరువుబత్తెం ఇప్పించాలన్నారు: లక్షపైగా జనాభాగల బస్తీలలో వందకుతక్కువ, వందకుపైగా జీతంకల వారికి 10-15 రూపాలచొప్పున, లక్షకు లోపు జనాభాకల బస్తీలలో 5-10 రూపాయల చొప్పున కంపెన్సేటరీ అలవెన్సు ఇప్పించాలని కోరారు.

సరైనవేతనాలు లేక ఉపాధ్యాయులు పూర్తిగా నిరాశచెంది వున్నారని కూడా ఈ తీర్మానంలో ఉదహరించారు. కరువుబత్తెంలో సూటికి 90 వంతులుమాత్రమే అసలు వేతనంలో కలపడం తక్కువ వేతనంకల ఉపాధ్యాయులను నిరాశ పరచిందని, పూర్తి కరువుబత్తెం లీనకరణవల్ల పైవర్గాల వారికి పూర్తిలాభం కలిగిందనికూడా, అదనంగా ఇచ్చే కరువుబత్తెం జీవన వ్యయసూచినిబట్టి ఇవ్వలేదని, వ్యవధి తగ్గింపు సర్వత్రా ఒకేరకంగా జరగలేదని, సెకండరీ, ఎలిమెంటరీ స్కూల్సుకు నిశ్చయించిన స్కేల్సు సైప్పత్తికంగా లేవని, కొన్ని శేవర్లకు పూర్వం జరిగిన వేతనాల మార్పులలోగాని, ఇప్పుడుగాని అసలు లాభం లేదనికూడా ఈ తీర్మానంలో వివరించారు.

ఈ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ బి. వి. చంద్రమౌళి అధ్యక్షతవహించారు.

తాజమహల్‌కు ప్రత్యేక మరమ్మతులు

ఆగ్రా, అక్టోబరు 16: తాజమహల్‌కు ప్రత్యేమైన మరమ్మతులు చేస్తున్నారు. శిథిలమైన ఎఱ్ఱరాయిని తీసేసి (సింహద్వారంవద్ద), కొత్తపోకడలతో నిర్మిస్తారు. యీసమాధి యొక్క పాలరాళ్లు కొన్ని తీసి కొత్తవి వేస్తారు. రసాయన ద్రవ్యాలతో యీ సమాధి అంతా కడుగుతారు కూడా. పురాతన వస్తు పరిశోధనశాఖవారి రసాయన ద్రవ్య ప్రవీణులు పాలరాయి చెడిపోకుండా పాలరాతిని శుభ్రపరిచే రసాయన ద్రవ్యాన్ని కనిపెట్టారు. ప్రభుత్వంగా తాజమహల్ యిలా పరిశుభ్రపరపబడుతున్నది.

మీ దిగుమతి లైసెన్సు మీదనే
స్పానిష్ దేశమునకు చెందిన
అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు
(ACRYLIC PLASTIC SHEETS)
ఎం. ఒ. పి. & పొటిన్ ఫినిష్ తెప్పించుకొనవచ్చు.
దిగుమతి లైసెన్సు గలవారు వెంటనే మాతో సంప్రదించండి:
M/s NOBLE PLASTIC WORKS,
22, Mangesh Shenoy Street, Fort, BOMBAY-1.
Phone: 261172

మాడల్ 0374:
6-వాల్వు • ఆల్‌వేవ్ • 4 బ్యాండ్
పియానో-కీ స్విచ్
ఎసి లేక ఎసి/డిసి (రెండు నమూనాలు)


మాడల్ 266:
7-వాల్వు • ఆల్‌వేవ్ • 5-బ్యాండ్
పియానో-కీ స్విచ్ • ఎసి


మాడల్ 0724:
6 వాల్వు ఆల్ వేవ్
8 బ్యాండ్, పూర్తి బ్యాండ్ విస్తరణ
ఎసి లేక ఎసి/డిసి
(రెండునమూనాలు)
మరియు
మాడల్ 0737:
(బ్యాటరీ)
7 వాల్వు


మాడల్ 0726:
7-వాల్వు
ఆల్‌వేవ్
8-బ్యాండ్, పూర్తి బ్యాండ్ విస్తరణ
ఎసి లేక ఎసి/డిసి
(రెండు నమూనాలు)


మాడల్ 0752:
5-వాల్వు
ఆల్‌వేవ్
3-బ్యాండ్
ఎసి లేక ఎసి/డిసి
(రెండునమూనాలు)
మరియు
మాడల్ 0751
(బ్యాటరీ)
5 వాల్వులు


మాడల్ 0298:
5-వాల్వు
ఆల్‌వేవ్
3 బ్యాండ్
ఎసి/డిసి
మరియు
మాడల్ 0299:
(బ్యాటరీ)
4-వాల్వు

మీరు ఎవరైనాసరే...



మర్ఫీ రేడియో
తో మీరు ఆనందము పొందగలరు


మాడల్ 0322:
6-వాల్వు • ఆల్‌వేవ్ • 3 బ్యాండు
ఎసి లేక ఎసి/డిసి (రెండు నమూనాలు)


మాడల్ 0352:
5-వాల్వు • ఆల్‌వేవ్ • 3 బ్యాండు
ఎసి లేక ఎసి/డిసి (రెండు నమూనాలు)

murphy radio
delights
the home!

గంటల పంచాంగం

శ్రీప్లవనామసం॥ అశ్వయుజశుక్లత్రయోదశి 1961 సం॥ అక్టోబరు 21 శనివారము శుద్ధద్వాదశి ప॥ 11-18; పూర్వాభాద్ర శా. 7-36; వర్జ్యం తె. 4-21 ల. 5-49 కు.

శుక్లత్రయోదశి అక్టోబరు 22 ఆదివారం ఆ॥ త్రయోదశి ప. 8-26 చతుర్థశి; తె. 5-37; ఉ. శా. సా. 5-29 వర్జ్యం తె 4-29 ల 5-57రు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపర యప్రియము తన మనంబున కగు దా
పొరులకు నవి సేయుటయా
పరాయణము పరమ ధర్మము సుమతీ!
(సుమతీశతకము)

శ్రీప్లవనామసం॥ అశ్వయుజశుక్లత్రయోదశి శనివారం

ఉపాధ్యాయులు

బ్రతకలేక బడిపంతులు అన్న నానుడి ఎప్పుడు పుట్టిందో గాని, అది ఇప్పటికీ అట్లాగే చెల్లుబాటు అవుతున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ తర్వాత దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, అందువల్ల దేశసంపద ఎంతో అధికం అయిందని చెప్పుకునే విషయాలేవీ దీనికి వర్తించడం లేదు. దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా ఈ నానుడి అర్థంలో మాత్రం మార్పు రావడం లేదు.

ప్రణాళికలలో అయితే అధ్యాపకులకు సరిగా జీతాలు ఇవ్వనిపక్షంలో విద్యాప్రమాణం తగ్గిపోతుందని, తగినంతగా జీతాలు ముట్టని అధ్యాపకులు విద్యార్థులకు విద్య బోధించడంలో ఆట్టే శ్రద్ధ చూపరని వున్నది గాని, అమలులో మాత్రం అది చరితార్థతను చెందడం లేదు. జీతాలు పెరగకపోతే మాన, ఆ ఇచ్చే స్వల్పజీతాలయినా ఏ నెలకు ఆ నెల ముట్టేపక్షంలో ఈ అధ్యాపక వృత్తిలో వున్న వారికి అంతగా బాధవుండదు. కాని మన రాష్ట్రంలో - ఇతర రాష్ట్రాలు ఎట్లావున్నా-అదే జరగడం లేదు.

ఈ జీతాలు సరిగా ముట్టని అవస్థ ప్రాథమికోపాధ్యాయ వర్గాన్ని ఎక్కువగా పట్టుకొని బాధిస్తున్నట్లు కన్పిస్తుంది. మరి ఈ రకం అధ్యాపకవర్గానికి ఇచ్చేజీతమే అంతంత మాత్రం; అందులో బకాయిలు! ఆ బకాయిలుపెట్టడం ఒక నెలకు అరనెలకు అయితే, ఎట్లాగో సర్దుకుపోవచ్చు. కాని నెలల తరబడి, ఏండ్లతరబడి అయితే తట్టుకోవడం కష్టమే అవుతుంది. అయినా ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించడం లేదు. అధ్యాపకులకు, ముఖ్యంగా పల్లెలలో వుండే ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులకు జీతాలు వేళకు ముట్టే ఏర్పాట్లుచేయడం లేదు.

అసలు ఈ జీతాలు ఇచ్చే పద్ధతిలోనే ఒక విచిత్రంవుంది. మనము బజారులో ఏ రకం సరుకును కొనాలన్నా ముందు డబ్బు ఇవ్వాలి; ఆతర్వాత గాని సరుకు మనచేతిలోకి రాదు. అరువు పెట్టుకుంటే వస్తువు ప్రియం అవుతుంది. కాని మనుష్యుడయిన వాడు, ఉద్యోగానికి కుదిరినప్పుడు ఒక నెల ఉద్యోగం చేసిన తర్వాత గాని అందుకు రావలసిన డబ్బు ముట్టడంలేదు. ఒకనెల పెట్టుబడి చేతిలో వుంటేకాని ఉద్యోగంలో చేరి లాభం లేదన్న మాట. అట్టి పరిస్థితిలో 5 నెలలు, 6 నెలలు అరువుగా ఉద్యోగం చేసినందువల్ల, ఆ జీతం అందనుకు రాక పోయినందువల్ల కల్లే కష్టంతో పాటు జీవితం జరగడం కోసం అప్పులు చేసికూడా ఆ అల్ప ఉద్యోగి కష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇతరత్రా ఉద్యోగాలలో ఈ రకం కష్టాన్ని పడడం కొంతవరకు సహజమే అయినా ప్రభుత్వం క్రింద ఉద్యోగం చేస్తున్నవారు ఈరకం కష్టాన్ని ఎదుర్కొనవలసిరావడం ఎందుకో అర్థం కాకుండా వుంది. ముఖ్యంగా ఉపాధ్యాయులను ఇట్టిరకం కష్టాలకు గురిచేసి పై అధికారులు సాధించగల్గింది ఏమిటో కూడా అవగతంకాదు.

ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదనడానికి ఈ ఒక్క ఉదాహరణం చాలు; అయితే ఇట్టి ఉదాహరణలు ఇంకా చాలావున్నాయి. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులందరు ఒక ఎత్తు; గ్రామాలలో పని చేస్తున్న ప్రాథమికోపాధ్యాయులు ఇంకో ఎత్తు. ఈ అధ్యాపకులకు దాదాపు కరువుభత్యం అన్నది లేదనే అనాలి; ఒకవేళవున్నా అది అత్యల్ప ప్రమాణంలో వుంటున్నది. మరి వారు గ్రామాలలో ఇప్పుడు ఎదుర్కొనవలసిన సమస్యలు అల్పంగా ఏమీ లేవు. పట్టణాలలో కన్నా అధికమైన సమస్యలను వారు ఎదుర్కొనవలసివస్తున్నది. ఉండటానికి ఇల్లు దొరకడం దగ్గర నుంచి కష్టమే అవుతున్నదని వింటున్నాము. ఇట్టిపరిస్థితులలో వారికి లభించే జీతాలతో ధరలు ఈ తారస్థాయి వున్న రోజుల్లో వారు బ్రతికేది ఏమిటి? చదువు చెప్పేది ఏమిటి? ఇక ఏకోపాధ్యాయ పాఠశాలలు వున్నాయంటే వాటిల్లో పని చేసే అధ్యాపకుల అవస్థలు చెప్పనే అక్కరలేదు. ప్రభుత్వం ఈ విషయాలను సవ్యంగా గుర్తించడం లేదంటే విద్యావ్యాప్తియందు, ముఖ్యంగా ప్రాథమిక విద్యావ్యాప్తియందు, ఎంత మాత్రం శ్రద్ధను చూపించడం లేదనే అర్థము.

ఇంతవరకు అధ్యాపకులు పడుతున్న కష్టాలు ఒకరకమైనవి; ఇప్పుడు అధికారాన్ని వికేంద్రీకరించి, ఈ ప్రాథమికాది విద్యలను సమితుల పరము చేయాలని తీర్మానం చేసినతర్వాత వారు పడుతున్న కష్టాలు ఇంకో రకమైనవి. ఇక్కడ సమితి అధ్యక్షత్వం అనడమే గాని, నిజమైన అధికారం బి. డి. ఒ. చేతుల్లో వుంటుంది; ఆయనకు వెయ్యి పనులు. అందులో ఈ విద్యకు సంబంధించినది ఒకటి. అందులో ఈ విద్యకు ఎలాట్ మెంట్లు కూడా సరిగా జరగడంలేదని తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో అధ్యాపకులు, పరమ నిష్కామకర్మయోగులుగా మారడం కన్నా, పేరేగత్యంతరం కన్పించడం లేదు. ఇట్లా ఈ పరిస్థితులు ఇంకా కొనసాగితే అన్ని విషయాలను గురించిన్నీ అధ్యాపకులలో నిష్కామయోగం పెరిగిపోతుంది. అప్పుడు విద్యావ్యాప్తి ప్రభుత్వం తలపెట్టిన ప్రయత్నమే వ్యర్థమైపోవచ్చు. అప్పుడే, కొన్ని ప్రాంతాలలో అధ్యాపకులలో గ్రాంటు పాఠశాలల రోజులే బాగున్నాయన్న భావం తల ఎత్తుతున్నది. క్రింది విద్యను జాతీయం చేయడంవల్ల వచ్చే కష్టనిష్టురాలను ప్రభుత్వం సాకల్యంగా గుర్తించనందువల్ల ఏర్పడ్డ పరిస్థితి ఇది.

అయితే జరిగినదాన్ని తిరగతోడి లాభంలేదు గనుక ప్రభుత్వం ఇప్పటికైనా తన బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరిస్తే, కొంతవరకు ఈ తీవ్ర స్థితి ఉపశమించగల అవకాశం ఏర్పడుతుంది.

ఈ పరిస్థితులు బాగుపడేందుకు అధ్యాపక ప్రతినిధులే కొన్ని సూచనలు చేస్తున్నారు. జిల్లాపరిషత్తులలో, సమితులలో పై అధికారులకు ఇచ్చివున్న విశేషాధికారాలను కొంతవరకు తగ్గించి, ఆసంస్థలలో పనిచేస్తున్న విద్యాధికారులకు ఈ జీతకోతాలను చెల్లించడం విషయమైన బాధ్యతలను ఎలాట్ మెంట్ సమస్యలను చూచుకుంటూవుండే బాధ్యతలను అప్పగిస్తే, కొంతవరకు పని జరగవచ్చునని వీరు భావిస్తున్నారు. అంతేగాక సమితులకు విద్యా నిధిని కేటాయించడంలో ఎట్టి ఆలస్యానికీ తావు వుండరాదనికూడా వీరు సూచిస్తున్నారు. ప్రభుత్వం ఈ సూచనలను పాటించడంలో నష్టం ఏమీలేదు. ఇప్పుడు అధ్యాపకులను నిత్యజీవితము విషయములో ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు పరిష్కారం కాగల అవకాశం ఏర్పడుతుంది.

అన్నమాచార్యుల కీర్తనలకు సాహిత్య ప్రతిపత్తి, గౌరవం

చిత్తూరు సన్మానసభలో శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ అభ్యర్థన

(స్వకీయ బిలేఖరి)

చిత్తూరు, అక్టోబర్ 19: "దేశీయ ఛందస్సుల నన్నిటిని చక్కగా పాటలుగా పాడుకోవచ్చు. అన్నమాచార్య సాహిత్యాన్నికూడా ఇటువంటి చందోబద్ధమైన సాహిత్యంగా గ్రహించి, అది సాహిత్యమనే దృష్టితోనే చూడాలని, అనుభవించాలని కోరుతున్నాను" అని గానకళాప్రపూర్ణ శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ నేడిక్కడ తనకు జరిగిన సన్మానసభలో చెప్పారు.

శ్రీ శర్మగారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"అన్నమాచార్యులు భక్తుడే. గాయకుడే. కాని మనకు తెలిసినంతవరకు అతడు సాహితీపరుడు. అది ఆసాధారణ సాహిత్యం. అన్నమాచార్యుని కాలంవారే పోతన. పినవీరభద్రుడు. అయితే అన్నమాచార్యుని ఎందువల్లనో సాహితీప్రపంచంలో ఒక మెట్టు తక్కువగా చూస్తున్నారు. ఒక మెట్టు పైగా చూడాలని నా అభిప్రాయం. అనగానేను వైష్ణవాభిమానంతో అట్లా అంటున్నానని అనుకోవద్దు. నా వైష్ణవాభిమానం అంతి నుడ్డిది కాదు. ఆకాలంలోని పలుకుబడులను, ఆకాలపు సమ్యక్‌స్వరూపం ఈపాటలు తెలియజేస్తున్నాయి. వానిది సరళమైన భాష.

'అన్నమాచార్యుల గేయాలను పాడవలెనని ప్రయత్నించినవారిలో నేనొకనను. గొప్పగొప్ప విద్వాంసులు వీటిని పాడుతున్నారు. అయినే అన్నమాచార్యులుపాడినరీతి మనకు తెలియదు. ఎవరికి స్ఫురించినట్లు వారు పాడుతున్నారు. అటువారిలో గొప్పవారున్నారు. వారిలో సాహిత్యరసికు లనేకులను నేను ఎరుగుదును. అయినా ఇది మూసంగీతం కాని అన్నమాచార్యుల సంగీతంకాదని చెపుతున్నాను. 450 ఏళ్లు అయింది అన్నమాచార్యులపాటలుపుట్టి. రాగి రేకులపైన వ్రాసివుంచారు. ఎంతరాగి ఖర్చుపెట్టినారో, ఎంతకష్టించి వ్రాయించినారో తెలియదు. అది ఎంతో ఉత్తమ సాహిత్యం. దానిమూలాన మనం తరించి పోగలమని నాభావం."

తిరుపతి దేవస్థానంవారు దాని నిర్వాహకాధికారి శ్రీ అన్నారావు ఈపాటల ప్రచురణకు దూపుతున్న ఆసక్తిని శ్రీ శర్మగారు ఈసందర్భంలో ప్రశంసించారు.

ప్రముఖ సంగీత సాహిత్య వేత్త శ్రీ రాళ్ళపల్లి వారికి నేడిచ్చిన ఘన సన్మానం జరిగింది. శ్రీ శర్మగారిని, శ్రీ గడియారం శేషశాస్త్రిని ఉదహరించి పురవీధులలో ఊరేగించారు. సన్మాన సభ జీవకారుణ్యసభలో జరిగింది.

సభకు శ్రీయుతులు పూతలపట్టు శ్రీరాములురెడ్డి డి. శ్రీనివాసయ్యంగారు ఆర్. శ్రీనివాసరావు, కె. రామస్వామి అయ్యంగారు, శాంతానంద స్వామి, వెంకటస్వామి నాయుడు, శ్రీనివాసులు సుబ్బరాజు, కోలా సుబ్బరామయ్య, డాక్టరు. శ్రీనివాసరావు, సింగరాచారి, పిడతల నరసింహయ్య బూదూరు రామసుబ్బారెడ్డి, పింగళి లక్ష్మీకాంతం, ఆర్. బి. రామకృష్ణరాజు, లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులు వచ్చారు.

శ్రీ శంకరం బాడి సుందరాచారి ప్రాచీన పిమ్మట సన్మానసంఘం అధ్యక్షులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రామచంద్రారెడ్డి, సన్మానసంఘ కోశాధిపతి శ్రీ వి. కె. రాజగోపాలయ్యంగార్, శ్రీ రఘునాథ రెడ్డిగార్లు శ్రీ అనంతకృష్ణశర్మ, శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రికి, శ్రీ పింగళి లక్ష్మీకాంతంపు పుష్పమాలలు వేశారు.

కుమారి మైథిలి, కుమారి కరుణ గీతగానం చేశారు. శ్రీయుతులు సుందరాచారి, చే ప్రోలు సుబ్రహ్మణ్యశర్మ, వి. ఎస్. వెంకటనారాయణ పాలతో పీరు ముగ్గురు పాదాలకడిగి, ఉత్తరీయాలు చందన తాంబూలాలతో సత్కరించారు. శ్రీ టి. కె. తిరువెంకటాచార్యులు సంస్కృతంలో పద్యరత్నాలు సమర్పించారు.

శ్రీ పింగళి లక్ష్మీకాంతం ప్రసంగిస్తూ శ్రీ శర్మగారు పండితులు, శీలవంతులు వారికి చిత్తూరులో నే కాక ఆంధ్రప్రదేశ్ అంతటా సన్మానం చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు 1960లో శ్రీ శర్మ అధ్యక్షతన ఒక సంగీత విద్వద్గోష్ఠి జరిగిందని దానిలోనే వారికి గానకళాప్రపూర్ణ అని బిరుదునిచ్చి సత్కరించామని, అకాడమీ తరఫున అదిజరిగినందున ఆంధ్రప్రదేశ్ అంతా వారిని సత్కరించి మేనన్నారు. శ్రీ శర్మ అకాడమీ సభ్యులుగా అమూల్యమైన సలహాలు ఇస్తున్నారని చెప్పారు.

లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ శ్రీ అనంతకృష్ణశర్మ కవిమాత్రమే కాక విమర్శకులు, సంగీతవిద్వాంసులు అని చెప్పారు. అన్నమాచార్యుని బయటకు తీసి, వారి పాటలకు ముట్టుపెట్టి, సంగీత - సాహిత్యాలలో తమకుగల ప్రవేశాన్ని నిరూపించుకున్నారంటూ ఇలా చెప్పారు.

"సాహిత్యానికి దేశంలో ఇంకా స్వరాజ్యంరాలేదు. జాతివాళ్లు భాషను విడిస్తే, చస్తాం అని కొందరి భయం. ఇవ్వాళ్టూళ్ళ జాతివాళ్లు భాష చదివినా, ఒక్క పరోజినీ నాయుడు, రవీంద్రనాథ టాగూరు తప్ప ఆ ఇంగ్లీషులో కవిత్వంవ్రాసి ఖ్యాతికెడం చినవారు కాన రాకడంలేదు. తీరా ఆ టాగూరు గద్యకవో, పద్యకవో తెలియడంలేదు. జాతిభావ మనది. మన వారు నియమబద్ధంగా వ్రాయాలి. దేశాన్ని ఉద్ధరించగల ఉత్సాహం సమంజసగావున్న కవులు వ్రాయాలి. అన్ని జిల్లాలవారికి తెలిసేటట్టు, పరగ్రాంథికంలో వ్రాయవద్దు. ఎవరినో ఉద్ధరించడానికి వ్రాసే కవిత బాగుండదు.

"కవి ముందు ఆనందపడాలి. కాళిదాసు రామాయణధన (రఘువంశం) తిరిగి ఎందుకువ్రాశాడు. వాల్మీకికంటె గొప్పవాడనవా? కాదు. వాల్మీకిని చదివి ఆనందం పట్టలేక తన ఆనందంకోసం వ్రాసుకున్నాడు. అలా ఉత్తమ ఆనందం కావాలి, తద్వారా దేశంలో ఉత్తమపురుషులు తయారు కావాలి. మన చదువులు అలాంటివారిని తయారుచేయాలి; అప్పుడే మన జాతి బాగుపడుతుంది."

శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి సాహిత్యం ఎలా వుండాలో వివరించారు. శ్రీ సుందరాచారి వందన సమర్పణతో సభ ముగిసింది.

అలిఘర్, అక్టోబరు 16: అలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర శాఖలో ఉపన్యాసకులు డాక్టర్ అజీజుర్ రహుమాన్‌కు ఆర్థికశాస్త్రంలో యూనివర్సిటీ డక్ షేమ్ బహుమతి యిచ్చారు. ఇదివరకు ఇలాంటి బహుమతి ఎవరికీ ఇవ్వలేదు.

పెద్ద టర్బైన్ల ఉత్పత్తికి సహాయం

రష్యా అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: ఖుర్జా (ఉత్తరప్రదేశ్) వద్ద నెలకొల్పే భారీ విద్యుత్ పరికరాలకర్మాగారంలో పెద్ద పెద్ద స్టీమ్ టర్బయిన్‌లు, హైడ్రాలిక్ టర్బయిన్‌ల ఉత్పత్తి చేయడంలో తోడ్పడేందుకు రష్యా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

రు. 80 కోట్ల ఖర్చులో, రష్యాసహాయంతో ఈ భారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్ని నెలకొల్పుతున్నారు.

ఈ కర్మాగారం చేసే ఉత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించేందుకు జరిపిన ప్రాథమికచర్చలలో స్టీమ్, హైడ్రాలిక్ టర్బయిన్‌లను చేర్చడానికి రష్యా యిచ్చపడలేదు. ఇప్పటికువాటిని ఉత్పత్తి చేసేందుకు ఒప్పందం కుదిరింది.

మూడవ ప్రణాళికాంతానికి యీ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని భావించారు. పై చెప్పిన టర్బయిన్‌లే కాక వివిధ రకాల భారీ విద్యుత్పరికరాలను కూడా ఈ కర్మాగారం ఉత్పత్తి చేస్తుంది.

63 లో బొంబే టెలివిజన్ కేంద్రం

అన్నిహంగులతో ఏర్పాటు

కాగలదని కేస్కార్ వెల్లడి

జబల్‌పూర్, అక్టోబరు 17: విదేశీ ద్రవ్య పరిస్థితి అనుమతిస్తే సమస్తహంగులుగల టెలివిజన్ కేంద్రం ఒకటిబొంబాయిలో 1963లో ఏర్పడుతుందని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగుశాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ వెల్లడించారు.

అమెరికాలోని పోర్టుసంస్థ బహుమతిగా ఒక టెలివిజన్ సెట్టును పంపించిందనీ, దానిని పిల్లల కార్యక్రమాలకు వినియోగించాలనుకుంటున్నామనీ ఆయన చెప్పారు.

ఒకవైపు చక్కని కాలక్షేపాన్ని ఏర్పాటు చేయటంతో పాటు జన సామాన్యంలో విద్యావ్యాప్తి భాగ్యతనుకూడా ఆకాశవాణి నిర్వహించవలసి వున్నదని గోటరీక్ల్బు సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి వివరించేశారు.

భారత వైవిధ్యంలో ఏకత్వం

313 జిల్లాలలో పరిశోధనా ఫలితం

కలకత్తా, అక్టోబర్ 15. భారతదేశంలోని వివిధ ప్రాంతాలవారి వేషభాషలు సంస్కృతి ఆచార వ్యవహారాలు భేదిస్తున్నప్పటికీ వైవిధ్యంలో ఏకత్వంఅంతర్భూతమైవున్నట్లు ఇటీవలపరిశోధనవల్ల నిరూపపడింది. 313జిల్లాలలో 420 గ్రామాలలోని ప్రజల సాంస్కృతిక విధానాల పరిశీలనవల్ల ఈ అంశం తేలింది.

ఈ పరిశోధన తాలుకు 100 చిత్రాలు, 17 పటాలతో కూడిన నివేదిక నవంబర్ మొదటి వారంలో ప్రకటింపబడుతుందని డా. బోస్ వెల్లడి చేశారు.

రాజోలిబండ కాల్వకు నీటి సప్లయి

ఆనకట్టవదకు శీఎంటీ.రాజును పంపాలని ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: రాజోలిబండకాల్వ ఆయకట్టుదార్ల ప్రతినిధివర్గం శ్రీ పాగా పుల్లారెడ్డి అధ్యక్షతను బుధవారంనాడు ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిని కలుసుకొని ఈకాల్వకు నాగార్జునసాగరం నిండగా 250 క్యూసెక్కులు కాక 133 క్యూసెక్కుల నీటినిమాత్రమే వదిలారని వివరించారు.

ఈ కాల్వకు మైసూరు ప్రాంతంలోని పైభాగ ఈమ్యూను పగిలిపోయినందున ఆంధ్ర ప్రాంతంలోని రైతులు పెక్కు నష్టాలకు గురికావలసి వచ్చింది. పంటలను నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయగా వారు మైసూరుతో సమాలోచనలు సాగించారు.

కాల్వకు పూర్తినీరు వదలడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికిగాను రెవన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజును తత్ప్రాంతానికి ఆనకట్టవద్దకు పంపడానికి ఈ తీరువులు జరిగినట్లు మంత్రి శ్రీ రంగారెడ్డి వీరికి వివరించారు.

ఈ ప్రతినిధివర్గంవారు పబ్లిక్ పనుల్పు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజునుకూడా కలుసుకున్నారు.

మూడవ ప్రణాళికలో సేద్యపు నీటి పథకాలు

నదీజలాలు వృథాగా పోకుండా ఉపయోగించుకుని పంట లెక్కువగా పండించుకోవచ్చునని ప్రాచీనకాలంనుండే మనుష్యులకు తెలిసిన విషయమే. కాని ఇది సాధించుకోటం మాత్రం అంత సులభమైన పని కాదు. సాధ్యమైన ఉపాయాలన్నీ ప్రయోగించి శ్రమపడ్డా మహానదుల ప్రవాహంలో ఏదో కొద్దిపాటి మాత్రమే మానవ ప్రయోజనానికి లొంగేది. మిగిలిందంతా సముద్రంలో కలవటమో, లేక మహోద్వేగంతో పొంగి పొరలి వూళ్లూ, పొలాలూ ధ్వంసం చేయటమో జరుగుతుండేది. మన దేశంలో ఇలాంటి నష్టం యిప్పటికీ ప్రతివీడు అనేక ప్రాంతాల్లో చూస్తున్నాం. ఇది జరగకుండా యనిపిపేసుకోటం ఒకటి. నిలివేసిన జలనుండి నత్పరితాలు సాధించుకోటం ఒకటి యిప్పటి ప్రణాళికా కాలంలో ప్రారంభించిన పెద్ద పథకాల లక్ష్యాలు. వదకొండేండ్ల క్రింద వేసిన అంచనాలను బట్టి మన దేశంలో నదీజల సంపద 135 కోట్ల 60 లక్షల ఎకరా—అడుగు లున్నట్లు తేలినది. కాని దీంట్లో వ్యవసాయ ప్రయోజనానికి ఉపయోగించుకోతగ్గది 45 కోట్ల ఎకరా—అడుగులు మాత్రమే. మూడవ ప్రణాళిక ప్రారంభించేనికి, వివిధ పథకాల నిర్వహణ ఫలితంగా, యీ నదీ జలాలలో 12 కోట్ల ఎకరా—అడుగుల వరకు ఉపయోగంలోకి వచ్చినవి. అంటే ఉపయోగించుకోదగ్గ మొత్తం నీటిలో 27 శాతం మాత్రం భూమికు ప్రసరించేట్టు చేయగలిగారు. ఇక ఇప్పుడు నడుస్తున్న మూడవ ప్రణాళిక లక్ష్యం ఈ జలసౌకర్యాన్ని 36 శాతం వరకు తీసుకోవాలని, అంటే అదనంగా 4 కోట్ల ఎకరా—అడుగుల జలాలను భూమి సాగుకు ఉపయోగించుకోవలసి ఉంది.

నీటి సరఫరా పెద్దవి, మధ్యరకంవి, చిన్నవి అయిన ప్రాజెక్టులద్వారా జరుగుతుంది. మొదటి రెండు రకాలవల్ల ప్రయోజనం విస్తారమైన ప్రదేశాలకు కలగటమే కాకుండా, వర్షంలేని రోజుల్లో అవి ఉపయోగిస్తవి. చిన్నతరహా ప్రాజెక్టులు అంటే చెరువులు మొదలయినవి, లోయర గానూ, చౌకగానూ తయారైనప్పటికీ, వర్షాభావం తటస్థించినప్పుడు అంతగా పనికి రావు. కాబట్టి అన్ని రకాల ప్రాజక్టులను సమన్వయించి ఒక్కొక్క ప్రదేశపు అవసరాలు, సౌకర్యాలనుబట్టి నీటిపారుదల పథకాలను నిర్మించుకోవలసి ఉంది.

పదేళ్లక్రింద మన దేశంలో అన్ని తరహాల నీటి సౌకర్యాలవల్ల సాగవుతున్న భూమి 5.15 కోట్ల ఎకరాలు; ఇందులో 2.2 కోట్ల యెకరాల పెద్దవి, మధ్యరకంవి అయిన ప్రాజెక్టులవల్ల ప్రయోజనం పొందేది. అంచనా ప్రకారం, 1975—76 నాటికి, అంటే అయిదో ప్రణాళిక పూర్తి అయేటప్పటికి, 8 1/2 కోట్ల ఎకరాలకు నీటి సప్లయి చేయవచ్చు. దేశంలోని అవకాశాలన్నీ ఉపయోగించుకోగలిగిన నాటికి 17 1/2 కోట్ల ఎకరాలకు ఈ ప్రయోజనం లభిస్తుంది. ఈ అంచనాలను గుర్తుంచుకొనే మూడవ ప్రణాళిక లక్ష్యాలు నిర్ణయించవలసి వచ్చినది. ఈ ప్రణాళిక సమాప్తమయ్యే రోజుకు నీటిపారుదల సౌకర్యం గల భూమి 9 కోట్ల ఎకరాలుండాలి.

మొదటి రెండు ప్రణాళికల క్రింద చేపట్టిన నీటి పారుదల పథకాల ఖర్చు రు. 1400 కోట్లు కాగలదని అంచనా వేశారు. ఇవి పూర్తి అయిన తర్వాత 380 లక్షల యెకరాల సాగుకు ఉపకరిస్తవి. కాని యీ పదేళ్లలో వాటిమీద ఖర్చయింది. రు. 750 కోట్లు మాత్రమే. పని యింకా నడుస్తున్నది. కాబట్టి మూడవ ప్రణాళికా కాలంలో రు. 436 కోట్లు వెచ్చించారి. అప్పటికీ యివన్నీ పూర్తికావు. నాల్గవ ప్రణాళికకు రు. 214 కోట్లు ఖర్చు మిగిలి ఉంటుంది. ఈ మిగులు పథకాలుకాక, ప్రతి ప్రణాళికా కాలంలోనూ క్రొత్త పథకాలు కొన్ని బయలుదేరుతవి. ఇలాంటివాటిమీద మూడవ ప్రణాళికలో రూ. 164 కోట్లు పెట్టులిడి అవుతుంది. అంటే మొత్తం నీటి వనరు పథకాలమీద రు. 600 కోట్లు ఖర్చుకావాలి. ఇదిగాక, వరదలను నిరోధించటం మొదలైన ఇతర కార్యక్రమానికి రు. 61 కోట్లు అవుతవి. మూడవ ప్రణాళికలో యీ పథకా లన్నిటికీ కావలసిన విదేశీ మారకం రూ. 50 కోట్లు ఉంటుంది.

శ్రీ

పిడతల రంగారెడ్డి

ప్రణాళికా సమాచారశాఖామంత్రి

ప్రాజెక్టు నిర్మాణానికి నాలుగు ముఖ్య దశలున్నవి. ఈ నాలుగూ సరిగా సమన్వయించినప్పుడే వాటివల్ల పూర్తిగా ఫలితం లభిస్తుంది. మొదటిది నీటిని నిలువచేయటానికి సాధకమైన డాము కట్టడం, తర్వాత కాలువలు త్రవ్వి గ్రామాలకు వన్నులు సౌకర్యం ఏర్పరచటం, రైతులు తమ తమ పొలాలకు నీరు చేరేట్టు చిన్న చిన్న కాలువలను త్రవ్వుకోటం, యీ నీటి సరఫరా సౌకర్యంవల్ల సంపూర్ణ ఫలం పొందాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు గూడా బాగా అలవరచుకోటం అవసరం.

నీటిపారుదల పథకాల అమలులో ఉత్పన్నమయ్యే అనేక సమస్యలను గూర్చి పరిశోధనలు దేశంలో పదహారు కేంద్రాలలో నిర్విరామంగా జరుగుతున్నవి. ప్రాజెక్టు నిర్మాణం నడుస్తున్నకొద్దీ యీ పరిశోధనావసరాలు గూడా పెరుగుతున్నవి. మూడవ ప్రణాళికా కాలంలో 'గ్రౌటింగ్' ఉపయోగం, మట్టితో నిర్మాణమయ్యే డాములను గూర్చిన కొన్ని ప్రత్యేక సమస్యలు మొదలయిన వాటిని గూర్చి కొత్తగా పరిశోధనలు జరుగుతున్నవి. ఈ కార్యక్రమానికి రూ. 120 లక్షలు ఖర్చు కాగలదు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి సాంకేతిక నిపుణులు ఎంతమందో కావాలి. రెండవ ప్రణాళిక కాలంలో పట్టభద్రులైన ఇంజనీరులు 10,900 మంది, డిప్లొమాలు పొందినవారు 24,200 మంది పనిచేశారు. మూడవ ప్రణాళికలో వీరుగాక అదనంగా 5900 పట్టభద్రులు, 12200 మంది డిప్లొమా పొందినవారు కావాలి. పట్టభద్రులు దొరుకుతారు గాని, రెండవరకం వారు చాలినంతమంది దొరకకపోవచ్చు. అందుకని అలాంటివారిని తయారుచేసే శిక్షణా సౌకర్యాలను ప్రణాళిక మొదటి రెండేండ్లలో తగినంతగా వృద్ధిచేయాలి. వీరుగాక సుశిక్షితులైన ఆపరేటర్లు, మెకానిక్‌లు చాలా మంది కావాలి. వీరిని తయారుచేసే కేంద్రాలు రాజస్థాన్‌లోని కోటావద్ద, ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగరం వద్ద ఏర్పాటయినవి.

కృష్ణా, గోదావరి నదులే కాక, వంశధార, నాగావళి, పెన్న, శారద, తాండవ, వరాహ, వంప, ఏలేరు, మున్నేరు మొదలైన చిన్న నదులెన్నో ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తున్నవి. వీటి జలం 15 కోట్ల ఎకరా—అడుగులుంటుందని అంచనా. ఇందులో మన రాష్ట్రం ఉపయోగించుకుంటున్నది 2 కోట్ల 60 లక్షల ఎకరా అడుగులు మాత్రమే. ఇంకా ఏడుకోట్ల 40 లక్షల ఎకరా—అడుగుల నీటినైనా యిక్కడ ఉపయోగించుకోవచ్చు. దానివల్ల అదనంగా 160 లక్షల ఎకరాల మెట్ట నేలను సారవంతం చేసుకోవచ్చు.

మొదటి రెండు ప్రణాళికలలో చేపట్టిన ప్రాజెక్టులవల్ల అరు లక్షల ఎకరాలకు పైగా ప్రయోజనం కలిగింది. మూడవ ప్రణాళికలో నాగార్జునసాగరం పదిలేస్తే మిగిలిన ప్రాజెక్టులవల్ల అదనంగా 5,21,000 యెకరాం భూమికి నీరు లభిస్తుంది. ఇదిగాక రెండవ ప్రణాళికా కాలంలోనే సమాప్తమైన ప్రాజెక్టులవల్ల అదనంగా 60000 ఎకరాలకు నీరు లభిస్తుంది. దీనివల్ల 4,45,000 టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండించగలుగుతాము. మూడవ ప్రణాళిక లక్ష్యాలలో ఒకటి 24 లక్షల టన్నుల ధాన్యం యెక్కువ పండించాలని పైన పేర్కొన్న 4.45 లక్షల టన్నులు గాక మిగిలిన అధికాహారోత్పత్తి తిరువులు, మేలిరకం విత్తనాలు, పనిముట్లు మొదలైన వాటివల్ల సాధించవలసి ఉంది. రెండవ ప్రణాళిక నుండి నిర్మాణదశలోనే మిగిలివున్న ప్రాజెక్టులలో తుంగభద్ర, కర్నూలు— కడప కాలువ, కడప ముఖ్యమైనవి. మూడవ ప్రణాళికలో 7 పెద్ద ప్రాజెక్టులు, 45 మధ్య తరహావి నిర్వహించవలసి ఉంది. వీటికి రూ. 28.30 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో యీ మొదటి సంవత్సరంలో వ్యయం రు. 521.87 లక్షలు. వరదల నివారణకు కూడా, 13 పథకాలు నిర్వహించాలి. వీటి మీద రు. 244 లక్షలు ఖర్చవుతుంది. 1961—62 లో దీంట్లో రు. 16.33 లక్షలు వ్యయం చేయాలి.

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ రీసెర్చిశాఖలో ఇప్పుడు పనిచేస్తున్న ఎనిమిది ఉపశ

అభ్యర్థుల నిర్ణయంలో అబలలకు అన్యాయం

రాయబారం వెళ్లి అధిష్ఠానవర్గానికి విన్నవించాలని నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 20: అభ్యర్థుల నిర్ణయంలో ప్రదేశ్ ఎన్నికల సంఘం స్త్రీలకు చేసిన ఘోర అన్యాయముగూర్చి విన్నవించుటకు గాను కాంగ్రెసుఅధిష్ఠానవర్గం వద్దకు, కేంద్ర ఎన్నికలసంఘం వద్దకు వచ్చేఎన్నికలకు ఆంధ్ర నుండి కాంగ్రెసు టికెట్టు కోసము దరఖాస్తుచేసిన స్త్రీల తరఫున రాయబారం వెళ్లాలని నిశ్చయించారు.

ప్రదేశ్ కాంగ్రెసు మహిళావిభాగము కన్వీనరు శ్రీమతి ఖదీజాఆలం ఖుంద్మీరి, సహకారవిభాగముకన్వీనరు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సమిష్టిగా చేసిన ప్రకటనలో ఇలా చెప్పారు. "ప్రదేశ్ ఎన్నికలసంఘం కేంద్ర ఎన్నికలసంఘానికి పంపిన తుదిసీట్ల జాబితా ఆంధ్రమహిళకు, న్యాయముగా ఆలోచించేవుద్యమములకు కూడా ఆశ్చర్య కర్మగా వుంది. ఇటీవల జరుగుతూవున్న స్త్రీల సంఖ్య 50 % వరకు వుండగా ప్రదేశ్ ఎన్నికలసంఘం అతి ఉదారముగా 5%స్థానాలను మాత్రము స్త్రీలకు కేటాయించారు. ఈ 5% పి వార్సులలో కూడా అసమ్మతి నివేదికలు వున్నవి వున్నాయి దరఖాస్తులు పంపినవారు తక్కువ వుండగా దరఖాస్తులు పంపకపోయినా పిలిచి స్థానము ఇవ్వదగిన సమర్థులు అనేకమంది వుండగా ప్రదేశ్ ఎన్నికల సంఘానికి అఖిలభారత కాంగ్రెసుసంఘంవారు మాట ఇచ్చిన 15% కు బదులు 5% మాత్రము ఇవ్వటానికి పిలుపడింది.

అందువలన స్త్రీలకు గొప్ప అన్యాయము చేయుటయే గాక ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం పురుషుల విజయావకాశాలపై గూడా దెబ్బతీశారేమో అని పిస్తోంది.

[illegible] నిర్ణయాలు చేసేటప్పుడు కేంద్ర ఎన్నికలసంఘం ఆంధ్రప్రదేశ్ మహిళలలో ఏర్పడిన అసంతృప్తినిగమనించి కనీసము 15% వరకైనా స్త్రీలకు టికెట్లు యిచ్చే స్థానాలను హెచ్చించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. కాంగ్రెసుతానూ హెచ్చుతగ్గులనువిడిచిపెట్టుకోదలుచుకుంటే తగిన అభ్యర్థినులు, విజయావకాశాలు గల్గిన అభ్యర్థినులుదొరకవొచ్చు. అందులో మోసపోట్టి సందేహము లేదు."

జనగాం మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

రిట్ దరఖాస్తుపై హైకోర్టు సెలవుదల

హైదరాబాద్, అక్టోబర్ 20: జనగాం మునిసిపాలిటీకి ఎన్నికలు సరిగా జరుగలేదని ఆందువలన వానిని పూర్తిగా రద్దుచేయగోరుతూ మునిసిపలు ఎన్నికలో పాల్గొన్న అభ్యర్థులలో నొకరు శ్రీ వై. సత్యనారాయణ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యా॥ సంజీవరావు నాయుడు అనుమతించారు.

ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పాటించనందున ఓటింగ్ రహస్యము పోయిందనీ అంతేగాక, ఎన్నికలలో అక్రమం, అశాస్త్రీయమైన పనులు జరిగాయని అర్జీదారుడు వాదించారు.

రిట్‌కు అనుమతిస్తూ న్యా॥ సంజీవరావునాయుడు అక్టోబరు 23 న జరుగవలసిన చైర్మన్ ఎన్నికను తాత్కాలికముగా నిలుపుచేస్తూ ఉత్తర్వుచేశారు.

అర్జీదారుని తరఫున శ్రీ ఎ. లక్ష్మీనారాయణ వాదించారు.

హిందీ కవి 'నిరాలా' అస్తమయం

అలహాబాదు, అక్టోబరు 15: 'నిరాలా' పేరుతో ప్రఖ్యాతిగన్న ప్రముఖ హిందీ కవి, శ్రీ సూర్యకాంత్ త్రిపాఠీ నేటి ఉదయం ఇదట మరణించారు. వారు ఎడాదినుంచి అస్వస్థతతో తీసుకుంటున్నారు. వారి వయస్సు 65 సంవత్సరాలు.

'నిరాలా' తమ సాహిత్య జీవనాన్ని 17 వ ఏట ప్రారంభించారు. ప్రతిభావంతులైన హిందీకవులలో ఒకరుగా వారినిగాంచారు. వారు దాదాపు 20 గ్రంథాలు రచించారు.

వారు తమ జీవితంలో ఎక్కువ భాగాన్ని బెంగాల్‌లో గడిపారు. పెక్కు సంవత్సరాలు ప్రముఖ హిందీ పత్రికలు 'సమన్వాయ్' 'మిత్వాలా' సంపాదకులుగా పనిచేశారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, అక్టోబరు 20: రివిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. యం. పున్నిత్ నిన్న ఉదయం రాజభవన్‌లో గవర్నరును కలుసుకున్నారు.

హాయంత్రము గవర్నరు గచ్చిబౌలీ ఫూట్‌లో దసరా పుట్టినవాలకి హాజరయ్యారు.

ఎడమ ఖం; పెడమ ఖం

మాస్కో, అక్టోబర్ 20: నిన్న మధ్యాహ్నం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 22 వ మహాసభలో సైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై తన ప్రసంగంకాగానే శ్రీ కృశ్చేవ్‌తో కరచాలనం చెయ్యకుండా అయనకు కుడివైపున ఎడమ ప్రక్కవున్న సోవియెట్ నాయకులతో కరచాలనం చేసినదృశ్యాన్ని నిన్న మాస్కోలో టెలివిజన్‌లో ప్రసారంచేశారు.

శ్రీ చౌ తనప్రసంగం కాగానే అధ్యక్షుడు శ్రీ అలెక్సీన్‌కోసగినతోకరచాలనంచేశారు. ఆ సమయంలో ఆయనకు ఎడమ ప్రక్కవున్న కృశ్చేవ్ చప్పట్లతో హర్షం వ్యక్తపరుస్తున్నారు. శ్రీ చౌ ఆయనను వదలి, సోవియెట్ ప్రధాని ఉపప్రధాని శ్రీ మికోయాన్‌తో కరచాలనం చేసినట్లు టెలివిజన్ విశదంచేసింది.

(ఎ. ఎఫ్. పి.)

ప్రజా విశ్వాసం పోగొట్టుకోకండి

పురపాలక సభ్యులకు గవర్నర్ శ్రీసచార్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 16: ప్రజా విశ్వాసము లేనిదే లక్ష్యము జయప్రదముగా నేరవేరదని అందువలన ప్రజల విశ్వాసాన్ని నిలుపుకొనుటకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఖమ్మం పురపాలక సంఘం సభ్యులకు సలహా ఇచ్చారు.

జిల్లాలో యాడురోజుల పర్యటన సందర్భమున గవర్నరు ఖమ్మంచేరగానే జిల్లాకలెక్టరు స్వాగతముచెప్పి జిల్లా అధికారులను గవర్నరుకు పరిచయం చేశారు.

సాయంత్రం 3 గంటలకు గవర్నరు పత్రికా ప్రతినిధులను కలుసుకున్నారు. తరువాతవారు పురపాలక సంఘం కార్యాలయంలో సభ్యులను కలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన అగ్నిమాపకదళ కేంద్రమును కూడా చూచారు.

ప్రజలకుమించిన స్నేహితులు వారి విశ్వాసానికి మించిన సంపద లేదనీ, అటువంటి సంపదను ప్రజలకు ద్రోహం చేసి చెడగొట్టుకోకూడదనీ గవర్నరు హెచ్చరించారు. బంధుప్రయత్నం, పక్షపాతములకు అతీతముగా వ్యవహరించి ప్రజలందరిని సమానముగా చూడాలని చెప్పారు.

అక్కడినుంచి వెంకటలక్ష్మీ హాలుకు వెళ్ళి జిల్లా ఉద్యోగులు, పరిషత్ సభ్యుల సమావేశములో ఉపన్యసించారు.

శ్రీ సాచార్ నరసింహస్వామి దేవాలయం సందర్శించి ఒగగటసేవ అంతా పరికించి స్వామికి అర్చన జరిపించారు.

విశాఖలో కుంభవృష్టి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, అక్టోబరు 19: నిన్న మధ్యాహ్నం కుంభవృష్టిగా మూడు గంటలు ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. పట్టణంలో పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. ముఖ్యంగా వెలమపేట, కొబ్బరితోట - వాల్తేరు స్టేషను- ప్రక్కన - పాకలకీ - మురికి గూడెములకూ చాలా నష్టం కలిగింది. కొన్నిపాకలు పడిపోయాయి. ఈ పాకలు చాలావరకు- అనుమతిలేకుండా నిర్మించినవి. ఏమాత్రం వర్షంకురిసినా సగంపట్టణం జలమయమవుంది. నాలుగు ఆయిగు గోజులదాకా బురదలోనే ప్రజలు నివసించాలి.

'అణ్వస్త్ర పరీక్షలు విరమించాలి'

రాధాకృష్ణ విజ్ఞప్తి: హేగ్‌లో జూలియానా రాణి విందు

దీ హేగ్, అక్టోబరు 18: అణ్వస్త్ర పరీక్షలకు స్వస్తి చెప్పాలని ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇక్కడి భారత రాయబార కార్యాలయంలో రాయబార కార్యాలయ సిబ్బంది, హాలండ్‌లోని భారతీయులు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

ప్రపంచ సమస్యలను పరిష్కరించటంలో దౌర్జన్యానికి తావు లేకుండా వివేకంగల ప్రతిస్పర్థి పాటుపడాలని ఆయన కోరారు.

"యుద్ధం రావాలని ఎవరూ కోరకపోయినా దానికోసం సన్నాహాలు మాత్రం జరుగుతున్నాయి. అణ్వస్త్ర పరీక్షలను గురించి ప్రతికూలతలు చూస్తుంటే వాకు కంపం ఎత్తుతున్నది" అని ఆయన చెప్పారు.

పాక్-ఆఫ్గన్ సంబంధాలు

కరాచీ, అక్టోబరు 19: గత నెల 6 వ తేదీనుంచి తెగిపోయిన పాక్-ఆఫ్గన్ సంబంధాలను సరిదిద్ది ఒకదారికి తెచ్చేందుకు అమెరికా నేడు ప్రయత్నాలు ప్రారంభించింది. కెనడాలో నే అమెరికా రాయబారిగా ఉన్న శ్రీ లివింగ్‌స్టన్ టి. మర్చాంట్ నేడిక్కడకు వచ్చి పాక్‌విదేశాంగ కార్యదర్శి ఫెలా పీతో చర్చించారు.

అణుధూళి వల్ల రష్యాలో 1957 నాటి మరణాలు

న్యూయార్కు, అక్టోబర్ 19: 1957లో రష్యాచేసిన అణ్వస్త్రప్రయోగం వల్ల పెక్కుమంది రష్యా పౌరులు మరణించటమో లేక తీవ్ర వ్యాధికి గురి కావటమో జరిగిందని ఒక ప్రయివేటు అమెరికన్ రేడియో కేంద్రం నిన్న ప్రసారం చేసింది. బావుల్లోని నీరు కలుషిత మయిందని పంటలు పాడయ్యాయని కూడా రేడియో తెలిపింది.

ఈ ప్రయోగం రష్యా కేంద్ర ఆసియా రిపబ్లిక్, కజఖ్‌స్తాన్‌లోని సెమిపలాటిన్‌స్కిలో జరిగినట్టు 'రేడియో ఫ్రీడమ్' నివేదించింది. ఈ ప్రయోగంవల్ల సంభవించే అణురజోపాతంవల్ల ఆ ప్రాంతవాసుల కెట్టి హాని చేకూరదని రష్యా ప్రభుత్వంఅభయమిచ్చింది. కానివాతావరణం గూర్చి వేసుకున్న లెక్కలు తప్పు కావటం వల్ల ఆ ప్రాంతంలో అణుధూళి ఎక్కువగా పడిపోయింది. వెంటనే రష్యా అధికారులు పంట లన్నింటినీ తగులబెట్టాల్సిందిగా ఉత్తర్వు చేశారు. కోళ్ళు, పందులు, కుందేళ్లు మొదలగు రాత్రుసుల బ్రహ్మాండమైన చిత్రాలను ప్రజలు మహోత్సాహంతో దగ్ధం చేయటం వీరు తిలకించారు.

పెరేడ్ మైదానంవద్ద శ్రీమతి విజయలక్ష్మి ప్రసంగిస్తూ ప్రజలు సమైక్యంగా ఉండాలనీ కష్టపడి పనిచేయాలనీ విజ్ఞప్తి చేశారు.

రాజధానినగరంలోని పలుతావుల్లో జరిగిన యీ దసరా ఉత్సవాలలో దాదాపు అయిదులక్షలమందిదాకా పాల్గొన్నారు.

కేంద్రమంత్రులు శ్రీయుతులు లాల్ బహదూర్ శాస్త్రి, మొరార్జీ దేశాయ్ మరుభూమాయ్‌పాలుగూడా యీ వేడుకలను దర్శించారు.

దారిద్ర్య, దుర్మార్గాలపై ధర్మ విజయమే దసరా

దేశాభివృద్ధి కృషికి ప్రతిజ్ఞ: ప్రజలకు శ్రీ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 19: జాతి అభ్యున్నతికి కష్టపడి పనిచేస్తామని ప్రతిజ్ఞ తీసుకొనవలసినదిగా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజయదశమి సందర్భంలో ఒక సందేశంయిస్తూ ప్రజలను కోరారు.

దౌష్ట్య, దుర్మార్గాలపై, ధర్మం యొక్క విజయంగా దసరా ఉత్సవాలను జరుపుకున్నామంటూ బహుకాలంగా మనము అనుభవిస్తున్న దారిద్ర్యము, తదితర దోసగులను నిర్జించి విజయం సాధించటానికి యిదేవిధంగా పాటుపడగలమని మనమీనాడు ప్రతిజ్ఞ స్వీకరిద్దామన్నారు.

ఈ ఉత్సవాలలో పాల్గొనే నిమిత్తం శ్రీ నెహ్రూతోపాటు ఆయన సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఒక మనుమడుగూడా గాంధీ మైదానానికి వచ్చారు.

రామలీలా మైదానంలో రావణుడు కుంభకర్ణుడు మొదలగు రాక్షసుల బ్రహ్మాండమైన చిత్రాలను ప్రజలు మహోత్సాహంతో దగ్ధం చేయటం వీరు తిలకించారు.

హామర్షెల్డ్ విమానప్రమాద కారణం ఇంకా తేలలేదు

విమానంపై కాల్పులు జరగలేదని, కూలిన తర్వాత మందుగుండు పేలిందని వెల్లడి

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 19: సెప్టెంబర్ 18 వ తేదీన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌తో లియోపాల్డ్‌విల్లేనుండి బయలుదేరి ప్రమాదానికి గురయైన విమానం ఎన్‌డోలాకు బయలుదేరిన విషయాన్ని భద్రతా కారణాలవల్ల దాచిపెట్టటం జరిగిందనీ, కటెంగా రాజధాని లులువాబర్గ్‌కు బయలుదేరుతున్నట్లు ప్రకటించారనీ రొడీషియా ప్రభుత్వం ఒక అధికారప్రకటన చేసింది.

శ్రీ హామర్షెల్డ్ మరణానికి కారణమైన విమానప్రమాదాన్ని గురించి ఇంతవరకూ జరిగిన విస్తృతదర్యాప్తు ప్రమాద కారణాలను నిర్ణయించలేక పోయిందని రొడీషియా ప్రకటించింది.

ప్రాథమిక దర్యాప్తు ఈక్రింది విషయాలు నెల్లడించినట్లు ఈప్రకటన వివరించింది.

ప్రమాదం సంభవించకముందు విమానం క్రిందిభాగంలోగల చక్రాలను కొంతవరకూ క్రిందికి దించటం జరిగింది. కొంత శక్తితో విమానపుఇంజన్లు పనిచేస్తూనే ఉన్నాయి:

'విమాన ప్రమాదంలో మరణించిన వారందరి కళేబరాలనూ ఎక్స్‌హుమేశారు. ఇరువురి కళేబరాలలో గుండ్లు చర్మాలనూ, ధాతువులలోనూ ప్రేలిన తూటాల అగ్రభాగాలు, తూటా ముక్కలు కనిపించాయి. అయితే ఇవి శరీరంలో లోతుకు చొచ్చుకొని పోనందున కాల్పులు బయటినుండి జరిగాయనటానికి వీలులేదు.

విమానం కూలినతరువాత నిప్పు అంటుకొన్నదనీ, ఆ నిప్పు విమానంలోనే ఉన్న ప్రేలుడు పదార్థాలు బద్దలై ఉంటాయనీ ఇంగుమూలంగా తెలుస్తున్నది.

విమానపు చట్టపు భాగాలు మానవ కళేబరాల కంటుకొనిఉన్నాయి. ఆకసంలోనే నిప్పు అంటుకోవటం సంభవిస్తే ఇది అసంభవం కాబట్టి విమానం క్రింద పడినతరువాతనే నిప్పు అంటుకొని ఉంటుంది.'

రొడీషియాపక్షాన ఈ ప్రకటనను బ్రిటన్ సమితి దేశాల కందచేసింది.

వీలైనంతత్వరలో స్వీడన్, బ్రిటన్ ఇకాపో, ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధిబృందములనుండి ప్రతినిధులను దర్యాప్తు సంఘంగా ఏర్పడటానికి ఆహ్వానిస్తామనీ, ఆ సంఘం దర్యాప్తు కొనసాగించగలదనీ రొడీషియా ప్రకటించింది.

కాశ్మీర్ ఆక్రమణకు ఇతర మార్గాలు: ఖుర్షిద్ ప్రగల్భాలు

కరాచీ, అక్టోబరు 19: పాక్ ఆక్రమిత కాశ్మీరుప్రాంతం అధ్యక్షుడుగా శ్రీ కె. హెచ్. ఖుర్షిద్ నేటి ఉదయం ప్రమాణస్వీకారం గావించిన తరువాత ప్రసంగిస్తూ స్వయం నిర్ణయాధికారం సాధించేనిమిత్తం ప్రజలు ఇక ఇతర మార్గాలు అనుసరించే స్వేచ్ఛను కలిగి వున్నారని ప్రకటించారు.

ఆజాద్ కాశ్మీరు రాజధాని ముజఫరాబాద్‌లో ఈ ప్రమాణస్వీకారం జరిగింది. శ్రీ ఖుర్షిద్ ప్రసంగిస్తూ త్వరలో తమ ప్రభుత్వాన్ని జమ్ము-కాశ్మీరు చట్టసమ్మతమైన ప్రభుత్వంగా అంతా గుర్తించేట్లు ప్రయత్నిస్తామని చెప్పారు. సమితి తీర్మానాల అమలుకు సమితి ప్రత్యేక సైన్యాన్ని సంసిద్ధం చేయలేకపోతే, కాశ్మీరు ప్రజలు దీర్ఘకాలం వేచివుంటారని అనుకోవడం పొరపాటని హెచ్చరించారు. "ఆక్రమిత కాశ్మీరును విముక్తం గావించేందుకు ఇక ప్రశాంతి పద్ధతులు పనికిరావని, సమితిపట్ల తమకి ఆశలు, మొగమాటాలు ఏమీ లేవని స్పష్టంచేశారు.

జగత్యాల అదనపు బస్సు స్టాపు

హైదరాబాదు-కరీంనగర్ - జగత్యాల ఎక్స్‌ప్రెస్ బస్సుమార్గంలో మల్లాపూర్ వద్ద అదనపు బస్సు స్టాపును ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో రాకపోకలు ప్రస్తుతం రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నాయి.

మార్చిలో మైసూర్ శాసనసభ రద్దు

ఏప్రిల్ 15 వరకు గవర్నరు పదవి పొడిగింపు

మైసూరు, అక్టోబరు 20: ప్రస్తుతపు మైసూరు గవర్నరు ఉద్యోగకాలమును 1962 ఏప్రిల్ 15 వరకు పొడిగించబడుతుందని 1962 మార్చి 7 న మైసూరు శాసనసభ రద్దుఅవుతుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడు పత్రికాప్రతినిధులతో చెప్పారు.

రష్యన్ కమ్యూనిస్టుపార్టీనుంచి 2 లక్షలమంది బహిష్కారం

మాస్కో, అక్టోబరు 18: రెండులక్షలమంది కమ్యూనిస్టులను ఇటీవల పార్టీనుంచి తొలగించినట్లు శ్రీ కృశ్చేవ్ నిన్న ప్రకటించాగు.

పార్టీ 22 వ సమావేశంలో, కమ్యూనిస్టులపై ఉంచిన 'తీవ్రకార్యభారాన్ని' గురించి ముచ్చటిస్తూ శ్రీ కృశ్చేవ్ యీ సంగతి వెల్లడించారు.

పరపీడన, రౌడీతనము, మతిదురభిమానాల్లాంటి పురాతన దోసగులను నిర్మూలించటానికి దృఢంగా పోరాటం సాగించవలసిఉంటుందని ఆయన హెచ్చరించారు.

కమ్యూనిస్టు వ్యవస్థలో విత్తినాలు చల్లి, పప్పులు నూర్చిడి చేయవలసిన అవసరం లేకుండా రొట్టె మాత్రం తినాలని కొందరు అనుకుంటూంటారని చెప్పి యిది ఉత్సాహంలేనివారి భావన అనీ, కమ్యూనిజం, కృషి తోడు తోడుగా పోతాయనీ ఆయన చెప్పారు.

"పని చేయనివాడు తినజాలడు" అన్నారు.

షోంబే దూతలలాక: అదౌలా దర్శనం నిరాకరణ

కసై రాష్ట్రసరిహద్దున కటాంగా కాంగో దళాల సంఘర్షణ

లియోపాల్డ్‌విల్లే, అక్టోబరు 19: కటాంగా అధ్యక్షుని సందేశం గొనివచ్చిన ఇరువురు దూతలను కలుసుకోవటానికి కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ అదౌలా నేడు నిరాకరించారు.

స్వతంత్రరాష్ట్ర సమాఖ్య ప్రాతిపదికపై కాంగో కేంద్ర ప్రభుత్వంతో సహకరించగలనని శ్రీ షోంబే ఈ సందేశంలో విశదం చేశారు.

సరిహద్దుపోరు

కటాంగా దక్షిణ కసై సరిహద్దు వద్ద కటాంగా దళాలు కాంగో సైనిక దళాల నెదుర్కొన్నాయనీ, వాడిని తిప్పికొట్టడంలో కటాంగా దళాలకు విపరీతమైన నష్టం కలిగిందనీ కాంగో సేనాధిపతి జనరల్ జోసెఫ్ మొబుటూ నేడు వెల్లడించారు.

లులువాబర్గ్ నుండి ఇటీవల సరిహద్దు ప్రాంతానికి పంపిన కాంగో దళాలు కటాంగా రాష్ట్రంలో ప్రవేశించబోగా పై సంఘటన జరిగిందని విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి.

కటాంగా దళాలను వెంట దవిలిన కాంగోదళాలు రాజధాని నుండి ఆదేశాలుపంపటంతో వెనుతిరిగి వచ్చాయని శ్రీ మొబుటూ అన్నారు.

ఇదిలా ఉండగా యుద్ధవిరమణ ఒప్పందంపై సంతకం చేసిన సమితి నిర్వహణాధికారి శ్రీ ఖియారీ కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబేనుండి ఇరువురు దూతలను వెంట పెట్టుకొని ఇక్కడికి వచ్చారు. ఈ దూతలు కాంగో ప్రధాని అదౌలాకు షోంబే సందేశాన్ని అందచేశారు.

ఈ సందేశంలో శ్రీ షోంబే తన రిపబ్లిక్ సమావేశంలో అంగీకరించిన విధంగా స్వతంత్రరాష్ట్రసమాఖ్య (కాన్ ఫెడరేషన్) ప్రాతిపదికపై కేంద్రంతో సహకరించగలమని విశదం చేశారు.

సంయుక్త కాంగోస్థాపన ఆశయంగా ప్రకటించిన కాంగో కేంద్రప్రభుత్వం ఏవిధమైన సమాఖ్యను అంగీకరిందజాలదని సువిదితమే. అధ్యక్షుడు కసవుబూ మొదట ఈసమాఖ్య ప్రతిపాదనను సమర్థించారు కాని స్వీయపక్షమైనఆజాలో పార్టి బలి డికిలోబడి ఈ ప్రతిపాదనను తరువాత తిరస్కరించారు.

ఐక్యరాజ్య సమితి కూడ సమాఖ్యకు వ్యతిరేకంగా దృఢమైన ధోరణిని అనుసరిస్తూ ఉండగా శ్రీ ఖియారీ ఈ ప్రతిపాదనగల సందేశంలో కటాంగానుండి ఇరువురు దూతలను ఎలాతీసుకువచ్చారా అని దౌత్య వర్గాలు ఆశ్చర్య పోతున్నాయి.

కాంగోలో సమితి కార్యక్రమాల ప్రధానాధికారి డా॥ స్టూలేశిన్గర్, శ్రీ ఖియారీలు ఎన్నిసార్లు అభ్యర్థించినా శ్రీ అదౌలా శ్రీ షోంబే దూతలను కలుసుకోవటానికి నిరాకరించారు.

శ్రీ ఖియారీ నేడు శ్రీ అదౌలా, శ్రీ కసవుబూలను కలుసుకున్నారు. అయితే వారి ఆగ్రహాన్ని ఉపశమింపచేయటం శ్రీ ఖియారీకి కష్టంగా పరిణమించిందని తెలుస్తున్నది. శ్రీ ఖియారీ చేసుకున్న యుద్ధవిరమణ ఒప్పందాన్ని అంగీకరించ జాలమని కాంగో నేతలు బహిరంగంగానే చెప్పివేశారు.

యుద్ధవిరమణ ఒప్పందానికి అదౌలా ఆమోదం?

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 19: కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబేతో చేసుకున్న యుద్ధవిరమణ ఒప్పందాన్ని కాంగో సలహాసంఘ సిఫార్సులు ప్రాతిపదికగా కొన్ని విస్పష్టమైన షరతులతో ఐక్యరాజ్యసమితి ఆమోదించటానికి కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ అదౌలా ఆమోదం లభించిందని తెలుస్తున్నది.

ఈ విస్పష్టమైన షరతులను భద్రతా మండలి పత్రంగా ప్రకటించవచ్చు. షరతులలో ఈ క్రిందివి ముఖ్యమైనవి.

నిర్దిష్ట కాలపరిమితిలో శ్రీ షోంబే సమితి సైనికులందరినీ విడుదలచేయాలి.

కటాంగాలో వాస్తవికాధిపత్యాన్ని అంగీకరించే స్థానిక ఒడంబడిక కాంగో సార్వభౌమత్వ అఖండత్వాలను గుర్తించే భద్రతామండలి తీర్మానాన్ని రద్దుచేయరాదు.

ఈ ఒడంబడిక కటాంగాను స్వతంత్ర రాష్ట్రంగా గుర్తించదు.

ఈ ఒడంబడిక కాంగోకు కటాంగా పైగల హక్కులకు ఏ విధంగానూ ప్రతిబంధకం కాకూడదు.

ఖచ్చితంగా చెప్పాలంటే కాంగో ప్రభుత్వంనుండి ప్రమాదాన్ని శంకిస్తూ శ్రీ షోంబే ప్రతిచర్యలు తీసుకుంటే అది యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటమే ఔతుంది.

శ్రీ షోంబేసుగల స్వీయరక్షణహక్కు ఇతరుల విషయంలోమాత్రమే కాని కాంగో విషయంలోకాదు. అంటే రొడీషియా, అంగోలా లాంటి దేశాల విషయంలోనే అని నిర్వచిస్తున్నారు. ఆరెండుదేశాలు ఎలాగో ఆయన మిత్రదేశాలు కాబటాన ఆ హక్కును కేవలం అర్థరహితంగా చేసివేశారని అనుకోవచ్చు.

వజ్రాన్ని నరికేందుకు నూతన విధానం

లండన్, అక్టోబరు 16: 500 ఏండ్లుగాలేని ఒక క్రొత్త వజ్రాన్ని ఖండించే విధానం ద్వారా తయారు చెయ్యబడ్డ జెమ్ వజ్రాలు యిక్కడ మాపింపబడ్డాయి. బ్రిటిషు వాళ్ళు కనిపెట్టిన యీ పద్ధతి యిప్పుడు చాలా దేశాల్లో వాడుకలో ఉంది. ఇది తయారయేందుకు 12 సంవత్సరాలు పట్టింది. ఇది నగల పరిశ్రమలో ఒక నూతన యుగాన్ని సృష్టిస్తుందను కుంటున్నారు.

పెచ్చిరగ్రామంలో బంగారంవజ్రాల పాతర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19: వనపర్తి తాలూకా పెచ్చిరగ్రామంవద్ద క్రిందటి వారం కొందరు హరిజనులు సుమారు లక్ష రూపాయలువిలువచేసే బంగారం వజ్రాలతో నిండియున్న పాతరను కనుగొన్న వైనం నేడక్కడ తెలియవచ్చింది.

క్రిందటి గురువారం హరిజన బాలు డొకడు పెచ్చిరగ్రామానికి దగ్గరలోనున్న దిబ్బవద్ద సీతాఫలాలను కోసుకుంటూండగా తళతళ లాడుతున్న బంగారపు కణికెలు, వజ్రాలు కనిపించాయి. వెంటనే ఇంటికి పరుగెత్తుకొని పోయి, పెద్దవాళ్ళతో చెప్పాడు. వారు కూడా అక్కడకు వచ్చి, వాటిని ప్రోగుచేశారు. గ్రామంలోని 'బెండర్' క్కూడా కొంత వాటా యిచ్చి, అక్కడనుంచి వెళ్లిపోయారు. పాతర కనుగొన్నట్లు సమాచారమందిన పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి తరలివెళ్లారు. 'బెండర్'వద్దనున్న బంగారాన్ని, వజ్రాలను స్వాధీనపరచుకున్నారు.

తక్కినవారి ఆ చోకీకోసం దర్యాప్తు జరుపుతున్నారు.

సిరియాలో ప్రజలను బాధించినవారి విచారణ

సిరాజ్ అనుచరుని జాడ తెలిపితే 500 పౌనులు బహుమతి

డెమస్కస్, అక్టోబరు 16: వినుకటి హయాంలో ప్రజలను బాధించినవారి వందరినీ విచారించేందుకు ఒకన్యాయ నిర్ణయమండలిని ఏర్పాటు చేస్తున్నట్లు సిరియా అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఆజ్మన్‌కువాల్లే ప్రకటించారు. కర్నల్ హమీద్ సెరాజ్ కుడిభుజం అనదగిన వారిలో ఒకరగు కెప్టెన్ అబ్దుల్ వహాబ్ ఖతీబ్ జాడతెలిపినవారికి 500 పౌండ్లు బహుమానం ఇస్తామని నిన్న ప్రకటన జరిగింది.

వి. కె. కృష్ణమీనన్

న్యూఢిల్లీ, అక్టోబరు 20: భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఆదివారంనాడు న్యూయార్కునుంచి తిరిగి రాగలరని భావిస్తున్నారు.

ఆంధ్ర చేనేత సహకారసంఘం వ్యవహారాలపై దర్యాప్తు

కేంద్రచట్టంక్రింద ఏకసభ్య విచారణసంఘం ఏర్పాటు

హైదరాబాద్ అక్టోబరు 20: ఆంధ్రా చేనేత సహకారసంఘం వ్యవహారాలనుగూర్చి దర్యాప్తుచేసే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాధారణ పరిపాలనా శాఖాధికారి అక్టోబరు 16 వ తేదీ వుత్తర్వుద్వారా విచారణ సంఘమును ఏర్పాటుచేశారు.

1952 సం॥ వి చారణ సంఘాల నియామకము (కేంద్రశాసనము) చట్టము క్రింద గవర్నరు కొనుగోలు శాఖ కేంద్రస్టోర్స్ డైరెక్టరు శ్రీ టి. శేషాచారిని ఏకసభ్యవిచారణ సంఘముగా నియమించారు.

ఈ విచారణ సంఘం ఆంధ్రాచేనేత సహకార సంఘం వ్యవహారాలను గూర్చి విచారించి రెండునెలలలోగా నివేదిక సమర్పించగలరని ఈ సందర్భమున జారీఅయిన వుత్తర్వులో వుంది.

శ్రీయుతులు యం. సోమప్ప, బి. వెంకటనరసయ్య, చిట్టావెంకటస్వామి వి. కె. ఎస్. మొదలియార్ (సంఘం డైరెక్టర్లు) 1961 జూన్ 16 న ముఖ్యమంత్రికిపంపిన విజ్ఞప్తిలో సంఘ యాజమాన్యముపై చేసిన దుష్పరిపాలన, అక్రమనిర్వహణ, అధికార దుర్వినియోగము ఆరోపణలుగూర్చి, ఆంధ్ర చేనేత సహకార సంఘం ఉద్యోగుల సమితి 1961 ఆగస్టు 1 వ తేదీ విజ్ఞప్తిలో చేసిన ఆరోపణలుగూర్చి, పారిశ్రామిక వ్యాయస్థానము విమర్శదృష్ట్యా పై సంఘం ఆర్థికనష్టిగూర్చి ఈ సంఘం వారు విచారణ చేస్తారని వుత్తర్వులో వుంది.

ఇంతేగాక సభ్యులనుండి ఎంతెంతదాదాపులు చేసింది, ఎంత అడ్వాన్సు చేసింది ప్రభుత్వము, ఎంత మంజూరు చేసింది ఎంత దుర్వినియోగము చేసింది. సభ్యులకు ఎంతనష్టము చేకూరింది, నష్టము నివారించుటకు యాజమాన్యము ఏమిచర్యలు తీసుకున్నది. సంఘం వ్యవహారాలను మూసివేయాలి స్వలాభముగో ఎంతవరకు వ్యవహరించిరీ, మొదలైనవానినిగూర్చికూడా ఈవిచారణ సంఘం దర్యాప్తు చేస్తుంది.

విచారణ చేయవలసిన అంశాలు తేలినంగువ ఇక శ్రీ శేషాచారి విచారణ వెంటనే ప్రారంభముచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయగలరని తెలుస్తోంది.

రాజధానిలో దసరా వేడుకలు

గోవధను నిషేధించాలని ఆర్యసమాజం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20: పాండవులు అజ్ఞాతమునుండి ఇంద్రియ ప్రస్థమునకు తిరిగివచ్చినరోజు 'దసరా' వుత్సవాలను రాజధాని పౌరులు వైభవముగా జరుపుకున్నారు.

హైదరాబాద్ సికింద్



మీ మోటారుకారులోని డీసెల్ యింజనులో

డీసెల్ నూనె వ్యర్థమవుతోందేమో చూడండి!

పైపులోని బాడాకారపు గుర్తులు వీరిం తర్లకు వంపబడే నూనెను సూచిస్తాయి. వీరిండర్లు కనక సమంగావుంటే కావలసి వంత నూనె పంపబడిందనీ, ఇంజను వ్యవస్థమంగాపనిచేస్తుందనీ గుర్తన్నమాట.



ఇంజను శక్తివంతంగా పనిచేయటానికి ఎంతకావాలో అంత నూనెనే వాడాలి. లేకుంటే నూనె వ్యర్థమైపోతుంది. తనుక ప్యూయల్ ఇంజక్షన్ పంపును తరుచుగా తనిఖీ చేయిస్తూ ఎంతకావాలో అంతే నూనెను వాడుతూ నూనెను పొదుపుచేసుకోండి.

టివియస్ వారు ప్యూయల్ ఇంజక్షన్ పంపును పరిచూడడానికి సమర్థులైనవారినే నియోగిస్తారు. వారి పరికరాలు పరికొత్తవి. రుమ్ముచారని యేర్‌కండిషన్ గదులో వారి పనిపాట్లు చేస్తారు.

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్

మధుర — తిరుచ్చి — తిరునల్వేలి — పుదుక్కోట
సేలం — కోయంబత్తూరు

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు — బెంగుళూరు — సికింద్రాబాదు (దక్కన్)

JWT TVS/SE/1489

మద్రాసు రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్య

మరో రెండు శిక్షాశాలలు ఏర్పాటుయ్యే సూచన

మధుర, అక్టోబరు 17 త్వరలోనే ఈ రాష్ట్రంలో మరో రెండు ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పడే అవకాశము న్నట్లు ఇవాళ ఉదయం మద్రాస్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలరు డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ చెప్పారు.

త్యాగరాజర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సమితి సభా వేదికలో మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించే అవకాశాలను పరిశీలించుటకు ఏర్పడిన సంఘం నిష్పేక్షిక సమర్పించారని, త్యాగరాజర్ ఇంజినీరింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేటు తరగతి ఏర్పాటు అవుతుందని డాక్టర్ మొదలియార్ తెలియజేశారు.

బౌద్ధికశిక్షణకంటే ప్రయోగాత్మక శిక్షణ ప్రధానమని విద్యార్థులు ఆ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇంజినీర్లకు సమాజ సేవ చేసే అవకాశాలు ఎక్కువగా వున్నవని అన్నారు.

ఇరాక్‌లో భారత రాయబారిగా సాదత్ అలీఖాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ఇరాక్ దేశానికి భారత రాయబారిగా ప్రధాని పార్లమెంటు కార్యదర్శి, శ్రీ సాదత్ అలీఖాన్, ఎం. పి, నియమింపబడినట్లు విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడిక్కడ వెల్లడి చేసింది.

ప్రభుత్వరంగం పరిశ్రమల్లో ఉత్పత్తి, లాభం, బాగా అభివృద్ధి

1960-61 లో జరిగిన పని సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

ప్రభుత్వరంగంలో పారిశ్రామిక సంస్థలు 1960-61లో ఇతోధిక ఉత్పత్తి సాధించాయి.

అనేక సంస్థల నికరలాభాలు కూడా బాగా పెరిగాయి.

1960-61 లో హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం 8.3 కోట్ల రూపాయల విలువగల 1002 యంత్రాలను తయారు చేసింది. గత సంవత్సరం 2.37 కోట్ల విలువగల 702 యంత్రాలను మాత్రమే తయారుచేసింది. హిందుస్థాన్ కేబిల్ కర్మాగారం గత సంవత్సరం 1.1 కోట్ల విలువగల ఉత్పత్తులు చేస్తే ఈ సంవత్సరం 1.6 కోట్ల విలువగల ఉత్పత్తులు చేసింది.

కలకత్తాలోని జాతీయ పని ముట్ల కర్మాగారం 58.7 లక్షల విలువగల ఉత్పత్తులను ఈ ఏడు 59.8 లక్షలకు పెంచింది.

నవాన్ పౌండ్రీ ఉత్పత్తులు ఈ సంవత్సరం 8067 టన్నులనుండి 8172 టన్నులకు పైబడి పెరిగింది.

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ 48.82 లక్షల విలువగల యంత్రిక పరికరాలను ఈ సంవత్సరం అదనంగా ఉత్పత్తి చేసింది.

హిందూస్థాన్ యాంటీబయాటిక్ కర్మాగారం గత వత్సరం 88.15 మిలియన్ల మేగాయూనిట్లు పెన్సిలిన్ ఉత్పత్తిచేయగా ఈ ఏడు ఉత్పత్తి 42.76 కు పెరిగింది.

2800 టన్నుల డి. డి. టిని హిందుస్థాన్ క్రిమి సంహారకఔషధ కర్మాగారాలు ఉత్పత్తి చేయాలి.

నేపానగర్‌లోని నేషనల్ న్యూస్ ప్రింట్ పేపరుమిల్లులు ఈ ఏడు 28029 టన్నుల న్యూస్ ప్రింట్ ఉత్పత్తిచేసి గత సంవత్సరంకన్నా కొద్ది పెరుగుదల చూపాయి.

సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ 15000 టన్నుల అమోనియం సల్ఫేట్‌ను అదనంగా ఉత్పత్తిచేసింది. మొత్తం 8001411 టన్నుల ఉత్పత్తి ఈ సంవత్సరం జరిగింది.

1951 ఫిబ్రవరిలో పని ప్రారంభించిన నవాన్ గల్ ఎరువుల ఫ్యాక్టరీ ఆ నెలలో 1186 టన్నుల ఎరువుల ఉత్పత్తి చేసింది. తరువాత ఆగస్టు నెలలో 19000 టన్నుల ఎరువులు ఉత్పత్తి చేసింది.

హిందూస్థాన్ యంత్రపరికరాల కర్మాగారానికి దాదాపు రెట్టింపు లాభాలు (74 లక్షలు వచ్చాయి) ఈ సంవత్సరం 10 శాతం డివిడెండులు ప్రకటించారు. హిందూస్థాన్ కేబిల్ ఫ్యాక్టరీకికూడ రెట్టింపు లాభాలు (16 లక్షలు) వచ్చాయి.

జాతీయ పరికరాల ఫ్యాక్టరీ నికర లాభం 6.7 లక్షలనుండి ఈ ఏడు 8 లక్షలకు పెరుగుతుందని ఆశిస్తున్నారు.

నవాన్ కర్మాగారపు నికరలాభం ఇంకా తెలియరాలేదుకాని మొత్తం లాభం గతంలో 4.5 లక్షలయితే ఈ ఏడు 5.28 కు పెరిగింది.

ప్రాగాటూల్స్ కర్మాగారం గతంలోకన్నా ఈ ఏడు కొద్దితక్కువ లాభాన్ని (8.12) సంపాయించింది. పింప్రీ పెన్సిలిన్ ఫ్యాక్టరీ 79 లక్షలు, రెండు డి. డి. టి ఫ్యాక్టరీలు 17 లక్షలు, నేపా న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ 87.8 లక్షలు లాభాన్ని ఈ ఏడు ఆర్జించాయి.

సింద్రీఎరువుల ఫ్యాక్టరీ గత సంవత్సరం 1.51 కోట్లలాభం సంపాయించింది. ఈ సంవత్సరపు అంచనా తెలియరాలేదు.

దాదాపు ఈ సంస్థలన్నీ తమ కర్మాగారాలను విస్తృతంచేసే కార్యక్రమాలను, నిధులను మరోవైపు మళ్ళించే కార్యక్రమాలనూ చేపట్టాయి. హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం ప్రత్యేక ఔషధాలకు పనికివచ్చే యంత్రాల నిర్మాణ సంస్థను స్థాపించటానికి రెవాల్ట్స్ సంస్థతో సాంకేతిక సహాయ ఒప్పందం చేసుకుంది. అనుకున్న దానికన్నా చాల ముందుగానే ప్రస్తుత కర్మాగారానికి ప్రక్కన రెండవ కర్మాగారాన్ని నెలకొల్పింది. పంజాబ్‌లో మరొక యంత్ర పరికరాల కర్మాగారాన్ని స్థాపించటానికి ఒక తూర్పుజర్మన్ సంస్థతో సాంకేతిక సహాయ ఒప్పందం చేసుకుంది. హిందుస్థాన్ కేబిల్ ఫ్యాక్టరీ 3.6 కోట్ల రూపాయల వ్యయంతో కర్మాగారాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం చేపట్టింది.

ఇంతవరకూ చెరకుయంత్రాల తయారీకే ప్రధానంగాగల నవాన్ ఫౌండ్రీ 10 హార్స్‌పవర్ వరకూ మోటార్ల నిర్మాణానికి పూనుకొంది. భారీయెత్తున మెట్రిక్ తూనికరాళ్లు తయారుచేసే కార్యక్రమానికి ఏర్పాట్లుపూర్తి చేసింది. తృతీయప్రణాళిక కాలంలో వ్యవసాయ పరికరాల ఉత్పత్తికి పూనుకోవాలని యోచిస్తున్నది.

డి. డి. టి. ఉత్పత్తిని రెట్టింపు చేయాలని డి. డి. టి. కర్మాగారాలు తీర్మానించాయి.

సింద్రీ ఎరువుల ఉత్పత్తిని 60 శాతం పెంచటానికి ఉద్దేశించిన 15 కోట్ల రూపాయల పథకం పూర్తి అయింది.

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చవకైనదారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు

స్వస్తిక్

చర్మపరిశ్రమాభివృద్ధికి రాష్ట్రంలో తాత్కాలిక బోర్డు

శ్రీనాయుడమ్మ అధ్యక్షులుగా ఏర్పాటు

హైదరాబాదు, అక్టోబరు 18:— రాష్ట్రంలో, తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి కార్యక్రమాలు విధానాలు రూపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 మంది సభ్యులతో డా॥ జె. నాయుడమ్మ అధ్యక్షతన ఒక తాత్కాలిక బోర్డును నియమించింది.

1960 మార్చిలో రాష్ట్రప్రభుత్వం చే నియమింపబడిన ఉన్నతాధికార సంఘం తోళ్ళపరిశ్రమకు చట్టరీతా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని తమ సిఫార్సులలో సూచించింది. రాష్ట్రంలో అందుబాటులో వున్న కార్యాలను సద్వినియోగ పరచుకుని, ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాలలో తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించిన ఈ సంఘం ఒక బృహత్పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించింది.

చట్టబద్ధమయిన బోర్డును నియమిస్తూ, అందుకు అవసరమయిన శాసనం చేసేవిషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని రాష్ట్రప్రభుత్వం ఈ సందర్భంలో వెల్లడించింది. ఉన్నతాధికార సంఘం రూపొందించిన బృహత్పథకాన్ని అనుసరించి తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి ఈ తాత్కాలిక బోర్డు, కార్యక్రమాలను, విధానాలను రూపొందిస్తుందని ఉత్తరువులో తెలియజేశారు.

ఈ తాత్కాలిక బోర్డుకు కేంద్ర తోళ్ళ పరిశోధన సంస్థ (మద్రాసు) డైరక్టరు డా॥ జె. నాయుడమ్మ అధ్యక్షులుగానూ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరిశ్రమల శాఖలో తోళ్ళ నిపుణులు శ్రీ మహమ్మద్ హుస్సేన్ కార్యదర్శిగానూ ఉంటారు.

మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 20 కోట్ల విలువగల తోళ్ళు ఉత్పత్తి అవుతున్నాయని, మొత్తం ఉత్పత్తినంతటినీ పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలియజేశారు. అంతేగాక తోళ్లపరుగును చేయడానికి ఉపయోగపడే చెట్టు బెరడుకూడా రాష్ట్రంనుంచి తగినంత ఎగుమతి అవుతున్నదని తెలిపారు.

మాజీ హైదరాబాదు ప్రభుత్వంవారు రు. 15 లక్షలు కేటాయించి తోళ్ళ పరుగుచేసే కర్మాగారాన్ని నెలకొల్పారని ప్రస్తుతం అది పనిచేయటంలేదని, దాని నితిరిగి ప్రారంభించేందుకయి ఏర్పాట్లు జరుగుచున్నవని తోళ్ళ పరుగులో నిపుణులయిన వేలాది కార్మికులకు అందులో స్థానం లభించగలదని నెల్లడించారు. తోళ్ళపరిశ్రమకు ఆంధ్రప్రదేశ్‌లో ఉజ్వల భవిష్యత్తు ఉందని, దక్షిణ భారతదేశంలోకల్లా ఈ రాష్ట్రంలోనే తోళ్లు మొదలయిన వాటిఉత్పత్తి అత్యధికంగా జరుగుతోందని శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు.

భారతముస్లింలను పాకిస్తాన్‌కు తరలిస్తూ ఎల్లలు మార్చాలట

డాన్ పత్రిక కొత్త నినాదం

కరాచీ, అక్టోబరు 16: భారత దేశంలో ముస్లిం అల్ప సంఖ్యాకులరక్షణకు ఏదయినా అంతర్జాతీయ సమితి ఆధ్వర్యాన, భారత పాకిస్తాన్ దేశాలు తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలని "డాన్" సూచించింది.

మాజీ ప్రధాని లియాకత్ అలీ సంస్మరణ సందర్భంలో వ్రాసిన సంపాదకీయంలో డాన్ ఇంకా ఇలా పేర్కొన్నది:

"ఇందుకు పరిష్కారంగా ప్రస్తుత జాతీయ పరిమాణాల సవరణ జరగాలి. రెండుదేశాల పటాలు తిరిగి రూపొందించాలి. నిర్దిష్ట కాలంలోగా ముస్లిం జనాభా బదిలీయింపు జరిగే విధంగా ఈ రూపొందించడం జరగాలి. పాకిస్తాన్ స్థానపరు భాగ్యులైనవారిపట్లగల తన విధులను పాకిస్తాన్ నెరవేర్చవలసి వున్నది. ఈ సమస్యకు ఇదే పరిష్కారం. పాకిస్తాన్ ఈ విషయమై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం, ఆందోళన, సాగించాలి."

యు. పి. మతి కలహాలు గురించి డాన్ వరుసగా సంపాదకీయాలు వ్రాస్తున్నది. అందులో ఇదొకటి.

అలిఘర్ సంఘటనలకు అధికార్ల కుమ్మకు

ఆయూబ్ ఆరోపణ

షిల్లాంగ్, అక్టోబరు 17: ఇటీవల అలీఘర్ లోను, ఉత్తరప్రదేశ్ లోని తదితర గ్రామాలలోను జరిగిన మత కలహాలు చాలా విషాదకరము, విచారకరము అయినవని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడు ఇక్కడ చెప్పారు.

పశ్చిమ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ భారత పరిపాలన కుమ్మకులేనిదే ఉత్తరప్రదేశ్ లో మతకలహాలు జరిగివుండవని అయూబ్ ఖాన్ అన్నారు.

"భారతదేశములోని ముస్లిములు మాతృదేశానికి ద్రోహం చేయడం లేదు పైగా వారికి ఆర్థికముగా రాజకీయముగా దేశంలో స్థానంలేదు. అయినా హిందువులు భారత దేశములో ముస్లిముల పునికి సహించలేకుండా వున్నారు." అని అయూబ్ ఖాన్ చెప్పాడు.

బిన్నీవారి కొత్త గుడ్డలు కట్టుకొని

దీపావళి పండుగ చేసుకోండి

దీపావళి వస్తోంది. మీకూ మీ కుటుంబానికి కావలసిన బిన్నీ గుడ్డలు కొనండి. పిల్లలకుగాను రకరకాల రంగుల్లో గుడ్డలు, చక్కని కాటన్ షర్టింగులు. డ్రీట్లు, టస్సార్ సూటింగులు. అందమైన నిల్కు చీరలు, షర్టింగులూను. బిన్నీ గుడ్డలు ఎంత అందంగా వుంటాయో అంత మన్నుతాయి కూడా. వాటిని చాలాకాలం వాడుకోవచ్చు.

మీ అనుపతిపొందిన బిన్నీ స్టాకిస్టులవద్ద కంట్రోలు ధరలతో మీకు కావలసిన గుడ్డలను కొనండి. వారి సైనుబోర్డు యిలా వుంటుంది

WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
Sole distributors of:—
BINNY & CO. (MADRAS) LTD.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూర్ వులెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

JWT BY/1497

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

NTY-S-FBL

Printed and Published for Nageswara Rao states (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad Phone: Madras 22244 & 21744 Hyderabad: 5703.